ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వరంగల్ రూరల్
20
శనివారం 12, ఆగస్టు 2017



16న జిల్లాకు సీఎం రాక

- సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- అనంతరం భారీ బహిరంగ సభ
- రూరల్ జిల్లాకేంద్రంపై రానున్న స్పష్టత?
- ఇక శరవేగంగా సాగనున్న పనులు
- జిల్లా వాసుల్లో ఆనందం

7



పేటలో గంజాయి ఘాటు

- నర్సంపేట శివారులో గుట్టుగా సాగు..
- గంజాయి తరలిస్తూ పట్టుబడుతున్న నిందితులు
- తాజాగా మరో ఆరుగురి అరెస్టు..
- వరుస ఘటనలతో జిల్లాలో కలకలం
- జిల్లాలో కొరవడిన అధికారుల నిఘా

2లో





శుక్రవారం పట్టుబడిన గంజాయిని వరంగల్‌లో పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్

ఇన్నాళ్లు స్తబ్దతగా ఉన్న నర్సంపేటలో మళ్లీ గంజాయి సాగు కలకలం రేపుతోంది. ఒకప్పుడు దేశ వ్యాప్తంగా గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా నర్సంపేట డివిజన్ పేరు వినబడేది. గుట్టుగా గంజాయి సాగుచేసే క్షేత్రాల్లో అధికారులు నిరంతర దాడులను చేశారు. దీంతో రైతులు ఆ మత్తువీడి పూర్తిగా వ్యవసాయంపై దృష్టి సారించారు. ఇటీవల సంచలనం రేపుతున్న డ్రగ్స్ వ్యవహారం బయటకు రావడంతో మరోసారి గంజాయి వైపు పోలీసులు దృష్టి పెట్టారు. దీంతో జిల్లాలో నర్సంపేట, నెక్కొండ, శాయంపేట మండలాల్లో గంజాయి వాసనలు వెలుగుచూశాయి. వరుసగా ఇక్కడి నుంచి గంజాయిని తరలిస్తూ పలువురు పట్టుబడుతున్నారు. తాజాగా శుక్రవారం వీటిని తరలిస్తున్న ఆరుగురిని నర్సంపేట రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్నాళ్లు అధికారులు ఇటువైపు దృష్టి పెట్టకపోవడంతో ఈ మహమ్మారి వేళ్లూనుకుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



నర్సంపేటలో పనుల ప్లాన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

చకచకా భగీరథ పనులు

- మార్చి 31నుంచి ఇంటింటికీ నల్లా నీళ్లు
- కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్
- నర్సంపేట నియోజకవర్గంలో పర్యటన

20

అదే పోరు

జిల్లా కేంద్రం కోసం కొనసాగుతున్న ఆందోళనలు

పరకాలలో ఏర్పాటు చేయాలంటూ నాగారంలో ధర్నా

నర్సంపేట కేంద్రంగా పాకాల జిల్లా ఏర్పాటు చేయాలంటూ అఖిల పక్షం సమావేశం

20

తెలంగాణలో రాక్షస పాలన..

ప్రజాస్వామ్యానికి ముప్పు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి

వరంగల్ మహానగరపాలక సంస్థ: వరంగల్

లేఖ నెం. HO/F1/22091/2017 తేదీ: 10-08-2017

నోటిఫికేషన్

ఇందుమూలముగా వరంగల్ మహా నగరపాలక సంస్థ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, వరంగల్ పట్టణమును ప్రాథమిక బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణముగా ప్రకటించుచున్నాము. ఇందు మూలముగా ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరములు సూచనలు చేయదలిచినచో, ఈ దిగువ సంతకము దారికి తేదీ: 26-08-2017 లోపు వ్రాతపూర్వకంగా పంపవలెను. అందిన సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి శాశ్వత బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణముగా ప్రకటించబడును.

సం/- కమిషనర్, వరంగల్ మహా నగరపాలకసంస్థ



పోచమ్మతల్లి, పోతరాజు విగ్రహాలకు పూజలను నిర్వహిస్తున్న గ్రామస్థులు

మచ్చాపూర్‌లో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

గీసుగొండ : మండలంలోని మచ్చాపూర్‌లో పోచమ్మతల్లి, పోతరాజుల విగ్రహాల ప్రతిష్ఠ పూజలను శుక్రవారం గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని పోచమ్మతల్లి ఆలయం శిథిలావస్థకు చేరుకోవటంతో మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్ ఆధ్వర్యంలో ఆలయానికి మరమత్తులు చేసి, విగ్రహాల పునర్ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కాగా, విగ్రహాలను గ్రామానికి చెందిన ఎస్ఐ బిల్లా కోటీశ్వర్, భిక్షపతి, నాగరాజు, మహేష్ చేయించగా, దేవాలయంలో టైల్స్‌ను స్థానికసామిల్ యజమాని వేయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం పోచమ్మ బోనాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

'బీసీ రుణాలను విడుదల చేయాలి'

రేగొండ : స్వయం ఉపాధి నిమిత్తం గత ఏడాది కేటాయించిన బీసీల యూనిట్లు ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందలేదని బీజేపీ రేగొండ పట్టణ అధ్యక్షుడు తూముల శేఖర్ పేర్కొన్నారు. యూనిట్లు కేటాయించి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు లబ్ధిదారులకు రుణాలు అందించకపోవడం సిగ్గుచేటన్నారు. రోజుల తరబడి అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం రుణాల చెల్లింపుల్లో జాప్యం విడనాడాలన్నారు.

పేటలో గంజాయి ఘాటు..

■ ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్

ఇన్నాళ్లూ స్తబ్దగా ఉన్న నర్సంపేటలో మళ్లీ గంజాయి ఘాటు మొదలైంది. ఇటీవల వరుసగా గంజాయిని రవాణా చేస్తున్నవారు పట్టుబడుతున్నారు. శుక్రవారం గంజాయి తరలిస్తున్న ఆరుగురిని పోలీసులు పట్టుకోవడం జిల్లాలో కలకలం రేపుతోంది.

ఒకప్పుడు దేశవ్యాప్తంగా గంజాయికి కేరాఫ్ అడ్రస్ నర్సంపేట డివిజన్. క్రమంగా ఊళ్ల ఈ దందాను పక్కనబెట్టి.. వ్యవసాయంపై కొందరు దృష్టిని కేంద్రీకరించారు. అంతర్ పంటల్లో సాగుచేసే గంజాయికి క్రమంగా స్వస్తి పలికారు. ఇటీవల డ్రగ్స్ వ్యవహారం బయటకు రావడంతో మరోసారి గంజాయి వైపు దృష్టి పెట్టారు.

ఇతర ప్రాంతాలకు తరలింపు..

జిల్లాలో నర్సంపేట, నెక్కొండ, శాయంపేట మండలాల్లో గంజాయి వాసనలు వెలుగు చూశాయి. గతంలో నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల నుంచి తమిళనాడు, హైదరాబాద్, కోల్‌కత్తా, ఢిల్లీ లాంటి నగరాలకు రవాణా చేసేవారు.

పురుషులతోపాటుగా, మహిళలు, చిన్నారులు సైతం నర్సంపేట నుంచి బస్సులు, రైళ్లలో రవాణా చేస్తూ చాలామంది పలుమార్లు పట్టుబడ్డారు. ఏళ్ల తరబడి రవాణా, సాగుచేస్తూ పోలీసులకు చిక్కుతూ, కేసుల్లో ఇరుక్కున్నా ఈ దందాను మానలేదు. చాలామందికి గంజాయి పంటసాగు, రవాణాతో ఆర్థిక కష్టాలు తీరడంతో దీనివైపు మరిలారు. పోలీసులు, నార్కొటిక్స్ అధికారుల వరుస దాడులు, కఠినంగా వ్యవహరించడంతో ఈ పంటకు నర్సంపేట డివిజన్ స్వస్తి పలికింది. కేసులతో అవస్థలు పడడం, పిల్లల నుంచి వ్యతిరేకత రావడంతో ఈ దందా చేసేవారు రూటు మార్చుకున్నారు. కొద్ది కష్టంతో అధిక ఆదాయం ఉండడంతో ఎక్కువగా యువత రవాణా వైపు వెళ్లారు. పోలీసుల దాడులు అధికం కావడంతో ఉపాధి మార్గంగా గుడుంబా తయారీ వైపు వెళ్లారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా నాటుసారా తయారీ, బెల్లం అమ్మకాలపై నిషేధం విధించారు. దీంతో పాటుగా వరుసగా అబ్కారీ దాడులు చేస్తూ పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తుండడంతో.. గుడుంబాకు చాలా మంది తయారీదారులు టాటా చెప్పారు.



వరంగల్‌లో శుక్రవారం పట్టుబడిన గంజాయిని పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

గంజాయితో కాసుల వర్షం..

గుడుంబాపై అబ్కారీ శాఖ ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపుతుండడంతో ప్రస్తుతం ఆదాయ మార్గంగా గంజాయి సాగు చేస్తున్నారు. గతంలో ఊళ్లకు ఊళ్లే గంజాయిని ఒక పంటగా సాగుచేసే పరిస్థితి నర్సంపేట డివిజన్‌లో కనిపించేది. ప్రస్తుతం శివారు భూముల్లో మిర్చి, పత్తి పంటల్లో మిశ్రమ పంటగా గంజాయిని సాగు చేస్తున్నారు. ప్రస్తుతం గంజాయికి ఇతర రాష్ట్రాల్లో, ముఖ్యమైన పట్టణాల్లో రేటు బాగా ఉండడంతో చాలామంది దీన్ని సాగు చేస్తున్నారు. గత వారం రోజులుగా పోలీసుల తనిఖీల్లో జిల్లా వాసులు పట్టుబడుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కేజీ గంజాయికి ఐదు వేల రూపాయిల నుంచి పదివేల వరకు పలుకుతుండడంతో దీని వైపు దృష్టి పెడుతున్నారు.

ఆరుగురి అరెస్టు..

నర్సంపేట నుంచి విశాఖకు గంజాయిని రవాణా చేస్తూ రైల్వేస్టేషన్లో నాలుగు రోజులు క్రితం ఇద్దరు పట్టుబడ్డారు. ఈ సంఘటన మరువకముందే శుక్రవారం మరో ఆరుగురు వ్యక్తులను నర్సంపేట రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. నర్సంపేట మండలం దాసరిపల్లికి చెందిన ముద్దం చిన్నమల్లు, కూకట్ల అయిలయ్య, ముత్తోజీపేటకు చెందిన ధరావత్ వీరన్న, నెక్కొండ మండలం దీక్షకుంటకు చెందిన బానోతు సక్రూ, మెరుగు గణేష్ అలియాస్ గణపతి, శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన రూపురెడ్డి బుచ్చిరెడ్డిలను పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి రూ.5లక్షల విలువ చేసే 101 కిలోల శుద్ధి చేసిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉంటే వరంగల్‌లో శుక్రవారం నిందితులను సీపీ సుధీర్‌బాబు విలేకరుల ఎదుట ప్రవేశపెట్టి, వివరాలను వెల్లడించారు.

జిల్లాలో గంజాయి కలవరం..

గుడుంబాను అరికట్టాలని యోచిస్తే.. అది కాస్త వికటించి గంజాయి వైపు మరలింది. ఒకదాన్ని అణిచివేయాలని చేస్తే.. మరొకటి కొత్తగా తెరపైకి రావడంతో అధికారులను కలవర పెడుతోంది. తండాల్లో ప్రధాన ఉపాధి మార్గంగా ఉన్న గుడుంబాను అడ్డుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

గుడుంబా నిర్మూలించిన జిల్లాగా పేరు తీసుకురావడానికి తీవ్రంగా ప్రయత్నం చేశారు. చాలా వరకు కేసులు పెట్టడంతో ఆగినట్టే ఆగింది. తాజాగా గుడుంబాపై నిఘా తీవ్రంగా ఉండడంతో గిరిజన ప్రాంతాల్లోని శివారుల భూముల్లో అంతరపంటగా గంజాయి సాగు చేస్తున్నారు. నర్సంపేట మండలంలోనే గంజాయి సాగు అవుతుండడంతో అధికారులు తలపట్టుకుంటున్నారు.

పట్టణానికి కూత వేటు దూరంలోనే గంజాయిని సాగుచేసి, రవాణా చేస్తూ పోలీసులకు చిక్కడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతోపాటు మరిన్ని ప్రాంతాల్లో కూడా గంజాయిని గుట్టుగాసాగు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆదిలో గంజాయిని సాగును అరికట్టకపోతే చాలాపెద్ద ప్రమాదం సమాజానికి పొంచి ఉంది.

పచ్చిరొట్టతో పైరుకు బలం

☞ సారవంతం అవుతున్న పంటపొలాలు

☞ రాయితీపై అందిస్తున్న వ్యవసాయశాఖ

■ పర్వతగిరి

పంటల దిగుబడికి, నేలల్లో సారం నిల్వకు పచ్చిరొట్ట ఎరువులుగా ఉపయోగపడతాయి. సాగులో రైతులు క్రమేపీ రసాయన ఎరువుల వాడకాన్ని పెంచడంతో.. నేలలు సారాన్ని కోల్పోతున్నాయి. దీనివల్ల రైతులు ఆశించిన లాభాలను పొందలేకపోతున్నారు. అవసరాన్ని మించి రసాయనిక ఎరువులను భూమిలో వేయడం వల్ల భూసారం క్షీణించిపోతోంది. సారవంతం లేని భూములకు దూరప్రాంతాల నుంచి చెరువుమట్టిని తోలడం సైతం రైతులకు ఆర్థికంగా భారంగా మారుతోంది. వరి సాగు చేసే రైతులు లెగ్యూజాతికి చెందిన జీలుగ, జనుము, సంహాంప్ వంటి పచ్చిరొట్ట పంటలను పెంచితే మంచి లాభాలనుగడించవచ్చు. ఈవిత్తనాలను తొలకరి సమయంలో నేలలో చల్లితే నాట్లువేసే సమయానికి అవి మొక్కలుగా పెరిగి భూమిని సారవంతం చేస్తాయి. ఏటా ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న జీలుగ విత్తనాలను వ్యవసాయశాఖ సబ్సిడీపై రైతులకు అందిస్తుంది. జీలుగ వాడకంతో భూమిలో సారం పెరిగి వరి పంటకు మంచి పోషకాలు అందుతాయి. జీలుగ తో భూమిలో నీటిని నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుంది.

భూమికి పోషకాలు..

ఎకరానికి 15కిలోల జీలుగ విత్తనాలను తొలకరి ప్రారంభంలో నేలలో చల్లుకోవాలి. తొలకరి వర్షాలకు విత్తనాలు మొలకెత్తుతాయి. 40రోజులకుగాను మొక్కలు ఏపుగా ఎదిగి పూతదశకు చేరుకుంటాయి. పూతదశకు చేరిన జీలుగ చెట్లను నేలలోనే దున్నివేయాలి. దీంతో జీలుగ పచ్చిరొట్టగా మారి భూమి సారవంతమవుతుంది. భూమిలో పోషకవిలువలు పెరిగి వరి పంటకు మంచి బలాన్ని చేకూరుస్తాయి. జీలుగను భూమిలో దున్నుకోవడం ద్వారా చౌడు నివారణతో పాటు సేంద్రీయ కర్బనాలను పెంచుకోవచ్చు. జీలుగను రోటేవేటర్‌తో దున్నిన అనంతరం ఎకరానికి రెండుబస్తాల చొప్పున సూపర్‌ను చల్లుకోవాలి. దీనివల్ల భూమిలోని సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి పోషకలోపాలు రాకుండా ఉంటాయి. ఇలా చేయడంవల్ల పైపాటుగా రసాయన ఎరువులువేసే అవసరం ఉండదు. ప్రతీఖరీఫ్ సీజన్‌కు ముందు నేలలో జీలుగ విత్తనాలను వేసి దున్నుకుంటే అధిక దిగుబడులతోపాటు ఎక్కువగా లాభాలు వస్తాయి.

జీలుగ తయారీ విధానం..

ఎకరం భూమిలో 12నుంచి 15కిలోల వరకు జీలుగ విత్తనాలను చల్లుకోవాలి. దీంతో పచ్చిరొట్ట పైర్లు ఎకరానికి 5నుంచి 8 టన్నుల ఎరువులను అందిస్తాయి. విత్తనాలు చల్లుకున్న 40 రోజులకు ఏపుగా ఎదిగిన జీలుగమొక్కలను దుక్కిలోనే కలియదున్ని నీళ్లు పెట్టాలి. దీంతో పంటపొలంలోనే పచ్చిరొట్ట ఎరువుగా మారి భూమి సారవంతం అవుతుంది. భూమిలో పోషక విలువలు పెరిగి పంటలకు మంచి బలాన్నిస్తుంది. ఏటా ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై రైతులకు విత్తనాలను అందిస్తుంది.



పొలంలో జీలుగ

ప్రస్తుత సంవత్సరం జిల్లాకు 3వేల క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వచ్చాయి. 30కిలోల బస్తాకి రూ.1230 కాగా, 50శాతం సబ్సిడీపై రూ.615 అందించారు.

జీలుగతో ప్రయోజనాలు..

- ప్రధాన పంటలకు ముందస్తుగా నేలను తయారు చేసుకున్నట్లు అవుతుంది. మొక్కలకు 2శాతం నత్రజని, సూపర్ పాస్పేట్ అదనంగా అందిస్తుంది.
- జింకు, కాల్షియం, మాంగనీస్, ఇనుము వంటి సూక్ష్మధాతువులను పంటలకు చేకూరుస్తుంది. నేలలో కరగని మూలకాలు జీలుగ వల్ల అనుకూలంగా మారతాయి .
- సేంద్రీయ పదార్థాన్ని సూక్ష్మజీవులు ఆహారంగా అనేక జీవరసాయనిక ప్రక్రియల ద్వారా హ్యూమస్ అనే పదార్థాన్ని తయారు చేస్తాయి. హ్యూమస్ వాసన లేని పదార్థం రసాయనికంగా మారి హ్యూమస్ కార్బోహైడ్రేట్స్, కొవ్వు, ప్రొటీన్లు వంటి పదార్థాలు కలిగిన మిశ్రమాన్ని అందిస్తాయి.
- లెగ్యూ జాతికి చెందిన మొక్క కావడంతో వేర్లలో నత్రజని స్థిరీకరణ అధికంగా ఉంటుంది.
- మట్టి రేణువులు ఒకదానికొకటి అంటుకుని ఉండి, నేల గుల్లగా తయారై వాయు ప్రసరణ, నీరు లోపలి పొరల్లోకి వెళ్లే విధంగా చేస్తుంది.
- రసాయనిక ఎరువుల మోతాదును తగ్గించుకోవచ్చు. దీంతో పంటకయ్యే ఖర్చు కూడా తగ్గి పంట నాణ్యత పెరిగే అవకాశం ఉంటుంది.
- గడ్డి, తుంగ వంటి మొక్కలు పెరగకుండా అడ్డుకుంటుంది. జీలుగ పంట వల్ల సుమారు మూడుటన్నుల వరకు ఎరువులను ఆదా చేసుకోవచ్చు.
- జనము, పిల్లిపెసర, బొబ్బెర్లు వంటి పైర్లు పచ్చిరొట్ట ఎరువుగానేగాకుండా పశువులకు మేతగా ఉపయోగపడతాయి.
- కొన్నిరకాల చౌడు భూముల్లో ఏ పంట వేసినా పండదు. ఇలాంటి భూములను సారవంతం చేసేందుకుగాను జీలుగ ఎంతగానో దోహదపడుతోంది. పెసర, మినుము, బొబ్బెర్లు వంటి పంటల్లో కాయలను కోసుకుని ఆదాయం పొందొచ్చు. అనంతరం మొక్కలను పచ్చిరొట్టగా పొలంలో కలియదున్నుకోవచ్చు.



డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్ వినతిపత్రాన్ని అందిస్తున్న బీజేపీ నేతలు

సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి

● బీజేపీ నేతల డిమాండ్

సంగెం : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న అధికారంగా నిర్వహించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తూ శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో పలువురు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం పరిపాలనలో జరిగిన అణిచివేతలో పలువురు పలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. మృత్యువాత పడినవారి ఆత్మశాంతి కోసం ప్రభుత్వం 17న అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిరసనలు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాస్, అచ్చరాజు, జీజుల మల్లేశం, లింగాల శ్రీనివాస్‌రెడ్డి, పోషాల కిశోర్, జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్, రాజిరెడ్డి, గుజ్జ సత్యనారాయణ, రావుల అనిల్ పాల్గొన్నారు.

'కలెక్టరేట్ ఏర్పడే వరకు పోరాడతాం'

పరకాల : జిల్లా కలెక్టరేట్ పరకాల పట్టణంలో ఏర్పాటు చేసేంతవరకు పోరాడతామని కూరగాయల మార్కెట్ వ్యాపారులు, కొనుగోలు దారులు అన్నారు. పట్టణంలో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణంలో శుక్రవారం నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాలను ప్రతీ నాయకుడు మోసం చేస్తూ తమ స్వార్థ రాజకీయాలతో ముందుకు సాగుతున్నారన్నారు. స్థానిక కూరగాయల మార్కెట్‌కు ముఖ్యమంత్రి స్వయంగా రూ.లక్ష కేటాయించి రెండు సంవత్సరాలు దాటుతున్నా అధికారులు ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని అన్నారు. జిల్లాల పునర్విభజనలో పరకాలను జిల్లాగా ఏర్పాటు చేస్తారని ఆశించిన ప్రజలకు నిరాశ ఎదురైందని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కారణంగానే నేడు పరకాల ప్రాంతానికి పూర్తిగా అన్యాయం జరిగిందని ఆరోపించారు. జిల్లాలో పరకాల లేకుండా భూపాలపల్లి జిల్లాలో కలపాలని కోరారు. కార్యక్రమంలో కుక్కల విజయ్, ఏకు క్రిష్ణ, పెండెల పుష్ప, అల్లాడి లక్ష్మీ, కానుగాని శోభ, అల్లం లక్ష్మీ, లింగాల సమ్మక్క, శశిరేఖ, చిన్నక్క, రాధ, భాగ్య, సునీత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తున్న కూరగాయల వ్యాపారులు

చినుకు పడితే నరకమే..

దామెర

మండలంలోని ప్రధాన రోడ్లన్నీ నరకానికి నకళ్లుగా దర్శనమిస్తున్నాయి. ఇవీ రోడ్లేనా...? అనే సందేహాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా దామెర నుంచి ల్యాదెల్ల గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో అడుగుకో గుంత చొప్పున రోడ్డు మార్గమంతా చిన్నా భిన్నంగా తయారైంది. ఎక్కడ చూసినా గుంతలే, రోడ్డంతా ధ్వంసమైంది. చినుకుపడితే వాహనదారులకు నరకాన్ని చూపిస్తోంది. నిత్యం ఎంతో మంది వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు మార్గంలోనే వెళ్తుంటారు. అయినా ఈ మార్గాన్ని పట్టించుకున్న వారే లేరు.


దామెర-ల్యాదెల్ల ప్రధాన రహదారి మార్గం

● నిత్యం వేలాదిగా వాహనాలు...

దామెర- ల్యాదెల్ల ప్రధాన రహదారి ద్వారా పరకాలతో పాటు తదితర సుదూర ప్రాంతాలకు వెళ్తుంటారు. నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. జిల్లాల పునర్విభజనలో భాగంగా రద్దీ పెరుగనుండడంతో రోడ్డు మార్గాన్ని మెరుగుపర్చాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఈ రోడ్డును డబుల్ లైన్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రజాప్రతినిధులు పలు సమావేశాల్లోనూ ప్రకటించిన సందర్భాలు లేకపోలేదు. వారి మాటలు అమలుకు నోచుకోలేదు. కేవలం వాగ్దానాలకు మాత్రమే పరిమితం కావడం గమనార్హం.

● శిథిలావస్థలో బ్రిడ్జి...

దామెర-ల్యాదెల్ల ప్రధాన రహదారి మార్గంలో ఎస్సారెస్పీ కెనాల్‌పై నెలకొల్పిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడో వందల ఏళ్ల క్రితం నిర్మాణం చేసిన బ్రిడ్జికి కాస్త పగుళ్లు పట్టాయి. బ్రిడ్జికి రెండు వైపులా ఏర్పాటు చేసిన రేలింగ్ మొత్తం విరిగిపోయాయి. దీని కారణంగా అదుపు తప్పిన వాహనదారులు బ్రిడ్జిపై నుంచి ఎస్సారెస్పీ కాలువలో పడిన సందర్భాలు లేకపోలేదు. వాహనదారులు బ్రిడ్జి వద్దకు రాగానే భయంతో ప్రయాణం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు దామెర-ల్యాదెల్ల ప్రధాన రహదారిపై కాస్త దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

దుగ్గొండి: మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బీరం వీరన్నను మండలంలోని రేకంపల్లికి చెందిన ఇజ్జగిరి సాంబయ్య కొట్టగా శుక్రవారం సాంబయ్యపై కేసు నమోదు చేశామని ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. బీరం వీరన్న పంట భూమిలోకి దుక్కిటేద్దులు రాగా ఎందుకు ఎడ్లు తీసుక వస్తున్నావని సాంబయ్యను వీరన్న అడగగా సాంబయ్య కర్రతో కొట్టగా వీరన్నకు గాయం కావడం జరిగిందని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నర్సంపేట టౌన్: నర్సంపేట శివారులోని జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. నల్లబెల్లి మండలం నారక్కపేటకు చెందిన బూసారి రాజేశ్వర్‌రావు (60) నర్సంపేటకు వ్యక్తిగత పనుల కోసం వచ్చాడు. సాయంత్రం తిరిగి అదే గ్రామానికి చెందిన రవి ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెలుతుండగా వల్లభ్‌నగర్‌లోని పాలకేంద్రం సమీపంలో నారక్కపేటకు వెలుతున్న ఆటోను వెనుకవైపు నుంచి ఢీకొనడంతో వెనుక సీటులో కూర్చున్న రాజేశ్వర్‌రావు ఎగిరి రోడ్డుపై పడిపోయాడు. దీంతో మల్లంపల్లి వైపు నుంచి నర్సంపేటకు వస్తున్న లారీ అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందగా, రవికి స్వల్ప గాయాలయ్యాయి. రాజేశ్వర్‌రావుకి భార్య సావిత్రి, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.

అదుపు తప్పి పత్తిచేలోకి దూసుకెళ్లిన మెట్రోబస్సు

గీసగొండ: వరంగల్ నుంచి నర్సంపేటకు వెళ్తున్న మెట్రోబస్సు కొమ్మాల వద్ద అదుపుతప్పి పక్కనున్న పత్తిచేనులోకి దూసుకెళ్లిన సంఘటన శుక్రవారం జరిగింది. ఆ సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులున్నారు. కాగా ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. వరంగల్ నుంచి బస్సు నర్సంపేటకు వెళ్తుండగా అపెక్స్ కళాశాల సమీపంలో బస్సు స్టీరింగ్ ఫెయిల్ కావటంతో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును, ఎడ్లబండిని తాక్కుంటు పత్తిచేనులోకి దూసుకెళ్లినట్లు ప్రయాణికులు తెలిపారు. అందులోని ప్రయాణికులను వేరొక బస్సులో పంపించి సాయంత్రం క్రేన్‌ల ద్వారా ప్రమాదానికి గురైన బస్సును బయటికి తీసి నర్సంపేట డిపోకు తీసుకెళ్లారు.


అదుపుతప్పి పత్తిచేనులోకి దూసుకెళ్లిన బస్సు

ఎంఆర్ వ్యాక్సిన్‌ల ప్రచార సామగ్రి పంపిణీ

వరంగల్ రూరల్ కల్చరల్: జిల్లాలోని చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలనే ప్రచార సామగ్రిని జిల్లాలోని అన్ని పాఠశాలలకు పంపిణీ చేశారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి జిల్లాలోని అన్ని పాఠశాలలకు విద్యార్థులను ఎంఆర్ వ్యాక్సిన్ ఎలా వేయించాలి అనే అంశాలతో కూడిన ప్రచార సామాగ్రి బ్యానర్లు, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈఎంవో డాక్టర్ స్వరూపారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

LIC భారతీయ జీవితభీమా సంస్థ వరంగల్
SENIOR BUSINESS ASSOCIATE ఆఫీస్‌లో
WALK-IN INTERVIEWS
AGENCY MANAGERS : Male / Female above 21 yrs
Attractive Salary + Other Benefits
URBAN & RURAL CAREER AGENTS Male/Female above 18yrs, SSC Passed, Monthly Stipend Rs: 5000 / 6000 + Attractive Commission
కమీషన్‌తో పాటు Stipend మరియు శ్రమకు తగిన ఆదాయము, మోటార్ సైకిల్/కారు వాహనము లభించు సదుపాయం
OFFICE ASSISTANT Male/Female above 21 yrs, Intermediate Passed
3 PHOTOS జిరాక్స్ సర్టిఫికేట్స్‌తో పాటు ఈ క్రింది జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
INTERVIEW 13th & 14th Aug 2017 ఉ॥ 10గం॥ల నుండి 5 గం॥ల వరకు
MD. JAMEEL AHMED
Development Officer & Senior Business Associate
Islamia College Complex, 1st Floor, Opp: New Gate of MGM Hospital.
WARANGAL, Cell: 9440120885, 9395122211



విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

నెక్కొండ పాఠశాలలో ఇస్రో శాస్త్రవేత్తల అవగాహన

నెక్కొండ: కాలానుగుణంగా మానవుడి మనుగడ సైన్స్‌తో ముడిపడుతున్నందున విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు డాక్టర్ రవీంద్రకుమార్, అభినవ్ చెప్పారు. శుక్రవారం మండలంలోని హైస్కూల్, గౌతమి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలల్లో విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానంపై అవగాహన సదస్సును నిర్వహించారు. చంద్రగ్రహంతో పాటు ఇతర గ్రహాలపై మానవుడు పర్యటించే దిశగా పరిశోధనలు సాగిస్తోందన్నారు. రాకెట్ వల్ల కలిగే ఉపయోగాలు, ఇతర దేశాలు భారతదేశంపై జరిపే దాడులను నివారించుటకు శాస్త్రవేత్తలు అనుక్షణం పరిశోధనలు చేస్తారని వివరించారు. అలాగే ఉపగ్రహాల సంఖ్యను పెంచుటకు ప్రపంచంలో ఏడు దేశాలు పరిశోధనలు సాగిస్తున్నాయని, ఇందులో భారతదేశం ఉండటం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం శాస్త్రవేత్తలను హైస్కూల్, గౌతమి పాఠశాలలో సన్మానించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వి. రత్నమాల, ఉపాధ్యాయులు రాపోలు యాకయ్య, బుర్గుపల్లి శ్రావణ్‌కుమార్ , గౌతమి హైస్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.


గౌతమి హైస్కూల్‌లో శాస్త్ర వేత్తలను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

సదా మీ సేవలో...
ఆంధ్రజ్యోతి
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును.
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు :
వరంగల్ రూరల్
Warangal ACO - 9985410955
Wardhannapet SR - 9985425871
Parkal SR - 9985425457
Narsampet SR - 9985425470

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

నర్సంపేట టౌన్ : నర్సంపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మదర్స్‌ల్యాండ్ పాఠశాల విద్యార్థులకు హరితహారంపై శుక్రవారం చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన రవితేజకు, ద్వితీయ బహుమతి సాధించుకున్న సీహెచ్.రాకేష్, తృతీయ బహుమతిని రాకేష్‌లకు లయన్స్‌క్లబ్ ఆధ్యక్షుడు, దంత వైద్య నిపుణుడు డాక్టర్ ఎం.భరత్‌రెడ్డి, కార్యదర్శి సీహెచ్ ప్రసాద్, కోశాధికారి శ్రీనివాస్, ఆర్గనైజర్ రమేష్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు రమేష్, భాస్కర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాలల్లో అమలుకు నోచుకోని మధ్యాహ్న భోజనం

జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

మధ్యాహ్న భోజనం లేక పస్తులుంటున్న విద్యార్థులు

■ నర్సంపేట

పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలుకు నోచుకోవడం లేదు. నిరుపేద విద్యార్థులకు సన్నబియ్యంతో పౌష్టికాహారం అందించి ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుంది. ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల్లో ఈ పథకం అమలు చేస్తున్నా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాత్రం అమలు చేయడంలేదు. కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామన్న హామీనిచ్చి ఏడాది గడిచిపోతున్నా నేటికి అమలుకు నోచుకోలేదు. దీంతో ఉదయం కళాశాలలకు వచ్చిన విద్యార్థుల్లో కొందరు మధ్యాహ్న భోజనాన్ని ఇంటి నుంచి టిఫిన్లలో తెచ్చుకోలేక కడుపు మాడ్చుకుంటున్నారు. వరంగల్ రూరల్ జిల్లాలో 11ప్రభుత్వ జూనియర్ కళాశాలున్నాయి. ఇందులో నర్సంపేట కోఎడ్యుకేషన్, నర్సంపేట బాలికల జూనియర్ కళాశాల, ఖానాపురం, నెక్కొండ, రాయపర్తి, వర్ధన్నపేట, సంగెం, శాయంపేట, ఆత్మకూరు, పరకాల, గీసుకొండ



నర్సంపేటలోని నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం

మండలాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు 1350మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అలాగే ఏడు మోడల్ స్కూల్స్ ఉన్నాయి. వీటిలో చదివే విద్యార్థులంతా ఈ విద్యాసంవత్సరం నుంచి మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందని ఆశించారు. విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తుందని ప్రకటించినా నేటికి ఆచరణలో అమలుకు నోచుకోలేదు.

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరి వందలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. బస్సు సౌకర్యం ఉన్న విద్యార్థులు కళాశాలలకు వస్తుండగా, బస్సు సౌకర్యం లేని విద్యార్థులు ప్రైవేట్ వాహనాల ద్వారా కళాశాలకు వెళుతున్నారు. ఉదయం 10గంటలలోపు కళాశాలకు వచ్చి తిరిగి సాయంత్రం ఇళ్లకు వెళ్ళే విద్యార్థులు మధ్యాహ్న సమయంలో చిరు తిండితిని అర్ధాకలితో అలమటించాల్సి వస్తోంది.

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి : బోగాతి సుమంత్, ఇంటర్ ప్రథమ సంవత్సరం నర్సంపేట.

ప్రభుత్వం పాఠశాలల్లో అమలు చేసిన విధంగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పేద మధతరగతికి చెందిన విద్యార్థులే చదువుకుంటున్నారు. వారు ఉదయం ఇంటి వద్ద బోజనం చేసి వస్తే మళ్లీ ఇంటికి వెళ్లే వరకు పస్తులుండాల్సి వస్తోంది. పేద విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి.

శిథిలావస్థలో నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం

నర్సంపేటలో 40సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఈ భవనానికి అనేక చోట్ల పగుళ్లు ఏర్పడి ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాద పరిస్థితులు పొంచి ఉన్నాయి. ఈ కళాశాలలో కొన్నేళ్లుగా చదువుకున్న వేలాది మంది విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, వివిద ప్రభుత్వ ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా ఎదిగిన వారున్నారు. పురాతన భవనంలోని పైకప్పు పెచ్చులు ఊడిపోయినా మరమ్మతులు చేసే అధికారులు కరువయ్యారు. పురాతన భవనంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ, ఒకేషనల్ కళాశాల నిర్వహించడం ఇబ్బందిగా మారడంతో గతేడాది నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా నిర్మించిన నూతన భవనాన్ని ఇటీవల ప్రారంభించారు. ఈ నూతన భవనంలో ఇంటర్ ప్రథమ, ఒకేషనల్ కళాశాలను నిర్వహిస్తుండగా పురాతన భవనంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నర్సంపేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు అదనపు తరగతి గదులు లేదా నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.



శిథిలావస్థలకు చేరిన పురాతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం

పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడి విరాళం

దుగ్గొండి: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పేరెంట్ అయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అమ్మ కృష్ణ శుక్రవారం పాఠశాల అభివృద్ధికి ఐదు వేలు హెచ్‌ఎం కుమారస్వామికి అందించారు. గ్రామానికి చెందిన అమ్మ కృష్ణ హసన్‌పర్తి మండలంలోని మడిపల్లిలోని హైస్కూల్‌లో ఎస్‌ఏ సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు, అతని కుమార్తె స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుచున్నది. ఈ సందర్భంగా హెచ్‌ఎం కుమారస్వామి మాట్లాడుతూ పేరెంట్‌గా ఉన్న కృష్ణ పాఠశాలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు.



పాఠశాలకు ఐదు వేల విరాళం చేస్తున్న ఉపాధ్యాయుడు కృష్ణ

‘నెల రోజుల్లో విద్యార్థులకు రాయడం, చదవడం నేర్పించాలి’

నర్సంపేట : ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నెల రోజుల్లో రాయడం, చదవడం నేర్పించాలని ఉపాధ్యాయులను జిల్లా పరిశీలకులు మోహన్‌రావు ఆదేశించారు. నర్సంపేటలోని పాకాల రోడ్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులతో మాట్లాడుతూ రాయడం, చదవడం నేర్చుకున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థి రాయడం, చదవడంతో పాటు కూడికలు, తీసివేతలు, భాగహారం వంటి లెక్కలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలన కమిటీ సభ్యులు విక్రం, సంజీవయ్య, రవి, బాబురావుతో పాటు సీఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

‘అన్నిదానాల్లో కెల్లా రక్తదానం గొప్పది’

నర్సంపేట : అన్నిదానాల్లో కెల్ల రక్తదానం ఎంతో గొప్పదని నర్సంపేట నగరపంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. పట్టణంలోని రామకృష్ణ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాచర్ల రమేష్, కౌన్సిలర్లు భారతిరమేష్, కరుణసాంబయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీరామమూర్తి, భీంసింగ్, అధ్యాపకులు రాజు, నాగరాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల ఫోరం డివిజన్ అధ్యక్షుడిగా రమేష్



నర్సంపేట టౌన్ : తెలంగాణ వికలాంగుల ఫోరం నర్సంపేట డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా చెన్నారావుపేట మండలం ఖాధర్‌పేట శివారు గొల్లెపల్లె తండాకు చెందిన దారావత్ రమేష్‌ను నియమిస్తూ ఆ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ మహబూబ్‌అలీ శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం కృషి చేసిన రమేష్ సేవలను గుర్తించి డివిజన్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఫోరం జిల్లా అధ్యక్షుడు మహబూబ్‌అలీ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్‌పాండ్య, ఇన్‌చార్జి శ్రీధర్‌లకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం

నర్సంపేట టౌన్ : మాద ద్రవ్యాలకు వ్యతిరేకంగా కురుక్షేత్ర సమీకృత యువజన గ్రామీణ అభివృద్ధి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు రాష్ట్రంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు గూడూరు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సోల్తి అనిల్‌గౌడ్ తెలిపారు. నర్సంపేటలో శుక్రవారం ప్రచార కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి సురేష్, కోశాధికారి వీరన్న, కోఆర్డినేటర్ సోల్తి విజయ్, ఈసం నరేష్, రంజిత్, కృష్ణ, మోహిత పాల్గొన్నారు.



కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

‘విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి’

ఖానాపురం : విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా త్రీఆర్ క్లాస్‌లు నిర్వహించాలని ఎంఈవో పూర్ణచందర్‌రావు అన్నారు. శుక్రవారం బుధరావుపేట ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఉదయం ప్రార్థనకు హాజరైన ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించారు. త్రీఆర్ తరగతులపై తెలుసుకుని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

ప్రమాదకరంగా ‘మిషన్ భగీరథ’ పైపులు

నెక్కొండ : మిషన్ భగీరథ పథకం కోసం తెచ్చిన పైపులను మండలంలోని అప్పల్‌రావుపేట-వరంగల్ ప్రధాన రహదారిపై వేశారు. దీంతో మార్గంలో రాకపోకలు సాగిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పైపులను రోడ్డు పక్కన వేయాల్సి ఉండగా, రోడ్డు పైన వేశారు. దీంతో రోడ్డు సగభాగం వరకూ పైపులు ఉన్నాయి. ఈ పైపులు నల్లగా ఉండటంతో పాటు మూలమలుపు దగ్గరలో ఉండటంతో రాత్రి సమయంలో వాహనదారులకు కనిపించక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించే అధికారులు ఈ పైపులను రోడ్డు పై నుంచి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



అప్పల్‌రావుపేట-వరంగల్ రహదారిపై వేసిన పైపులు

పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కలెక్టర్‌కు జడ్పీటీసీ ఫిర్యాదు

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేట నుంచి రేకంపల్లి రోడ్డు నిర్మాణ పనులు జరిగినప్పటికీ బిల్లులు రాలేదని బిల్లులు ఇప్పించాలని శుక్రవారం కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మండపల్లికి రాగా జడ్పీటీసీ సుకిన రజిత వినతిపత్రం ఇచ్చారు. తిమ్మంపేట నుంచి రేకంపల్లికి రెండు కిలోమీటర్ల దూరం రోడ్డు పనులకు జడ్పీటీసీ నిధులు ఖర్చు చేసి పనులు చేయగా 1.650 కిలోమీటర్ల పనులకు నిధులు సరిపోవడం జరిగింది. 350 మీటర్ల పనులు మిగిలి ఉండగా డీఈ ఆదేశాల మేరకు పనులు చేయడం జరిగిందని, రూ.4 లక్షలు రావలసి ఉందని ఫిర్యాదులో తెలిపారు.

మండలాల్లో హరితహారం మొక్కల పంపిణీ


అశోక్‌నగర్‌లో మొక్కలను పంపిణీ చేస్తున్న ఎస్సై గురుస్వామి


ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఏసీపీ

ఖానాపురం : హరితహారంలో భాగంగా శుక్రవారం ఎస్సై గురుస్వామి ఆధ్వర్యంలో అశోక్‌నగర్‌లో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో హరిత హారంలో భాగంగా మొక్కలు నాటారు. ఎస్సై జగదీష్, జల్లి హైస్కూల్, అమీన్‌పేట, కాల్‌నాయక్ తండాల్లో మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాలు, ఎంపీటీసీ పులిబాబుగౌడ్, నరేష్,రమేష్, దామోదర్‌గౌడ్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయపర్తిలో...

రాయపర్తి : మండలంలోని కొండాపురంలో హరితహారంలో భాగంగా గౌడకులస్థులతో ఎక్సైజ్ సీఐ కరుణశ్రీ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జయశ్రీ, సర్పంచ్ వీరమ్మ, ఎక్సైజ్ సిబ్బంది రాజమౌళి, శ్రీనివాస్, సందానందం, యాకయ్య, లక్ష్మణ్, సంతోష్ పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో...

వర్ధన్నపేట : మండలంలోని ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో హరితహారంలో భాగంగా ఏసీపీ దుర్గయ్యయాదవ్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆదినారాయణ, ఎస్సై సందీప్‌కుమార్, హరితహారం ఇన్‌చార్జి నాగభూషణం, రాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపు డీలర్లకు ఈ పాస్ యంత్రాలు పంపిణీ


ఈపాస్ యంత్రం తీసుకుటుంటున్న బొబ్బరోనిపల్లి డీలర్ కమలాకర్

దుగ్గొండి : మండలంలోని 34 మంది రేషన్ షాపు డీలర్లకు శుక్రవారం ఈపాస్ యంత్రాలను ఇవ్వడం జరిగిందని తహసీల్దార్ సత్యనారాయణరావు తెలిపారు. జిల్లా కేంద్రంలో డీలర్లకు శిక్షణ ఇచ్చి హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్ ఇపాస్ యంత్రాలను అంద జేయడం జరిగిందన్నారు. 1నుంచి అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం బాలవికాస గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నుయాకమ్మరాములు, ఎంపీటీసీ స్వామి, డాక్టర్ సురేందర్, శ్రీను, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మెడికల్ సూపర్‌వైజర్, బాలవికాస ప్రతినిధులు రాణి, సంపత్, వందన తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బర్ల బాబు



వర్ధన్నపేట : కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడిగా బర్ల బాబును నియమిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్తిరెడ్డి కేశవరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధిష్ఠానం ఆదేశాల మేరకు చెన్నారంకు చెందిన బర్ల బాబును నియమిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఐనవోలు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నియోజకవర్గ అధికార ప్రతినిధి నరుకుడు వెంకటయ్య, బండెల నాగార్జున, మల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'జంగా' సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక


కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న జంగా రాఘవరెడ్డి

రాయపర్తి : శుక్రవారం మండలంలోని గన్నారంలో టీఆర్ఎస్, టీడీపీకి చెందిన బరిగెల కొంరయ్య, మేడ ఎల్లయ్య, జనగాం నర్సయ్య, సోమయ్య, జగన్, యాకయ్య, ల్యాదెల్ల అనిల్‌లతో పాటు 20 మంది కార్యకర్తలు డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి జంగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బిల్లా సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు హమ్యానాయక్, ముద్దరబోయిన వెంకటేశ్వర్లు, చెవ్వ కాశీనాథం, కృష్ణారెడ్డి, చిన్నపాక ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, మహేందర్‌రెడ్డి, యాదగిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో 'బేటీ బచావో'

నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రముఖులకు అంగన్‌వాడీ చిన్నారులు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో టీచర్ కస్తూరి, ఎంపీటీసీ సూరయ్య, రముసాల హన్మంతు, చెవుల ముకుందం, తూముల రవి తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్

పర్వతగిరి : మండలంలోని ఆయాగ్రామాల రూట్లలో తిరిగే ఆటోడ్రైవర్లకు శుక్రవారం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా అతివేగంతో వెళ్లవద్దని, అధిక లోడుతో ప్రయాణించవద్దని తెలిపారు. పాఠశాల విద్యార్థులను తీసుకెళ్తున్న క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎక్కువమంది ప్రయాణీకులను ఎక్కించుకుని ఆటోలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది డ్రైవర్లు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

రాయపర్తి : మండలంలోని కొండాపురంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కేతం యాకయ్య చేతుల మీదుగా పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సంపత్‌రావు, ఉపాధ్యాయులు కొమ్ము రవీందర్, కిన్నెర శ్రీనివాస్, వీణాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మీజిల్, రూబెల్లాపై అవగాహన ర్యాలీ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వర్ధన్నపేట : మీజిల్, రూబెల్లా వ్యాధులపై ప్రజలు చైతన్యవంతం కావాలని కోరుతూ మండలంలోని బండౌతాపురం గ్రామ శివారు అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన సమావేశంలో హెచ్ఎం ఎ.శ్రీనివాస్ పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎ.సతీష్, సీఆర్‌పీ తుమ్మల కుమార్ మీజిల్, రూబెల్లా సమాచారం కలిగిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అను, సంజయ్‌కుమార్, సునీత పాల్గొన్నారు.

గొర్రెల కొనుగోలులో అధికారుల అక్రమాలు

వర్ధన్నపేట : ప్రభుత్వం యాదవులు, కురుమల ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన పథకంలో అధికారులు నాసిరకం గొర్రెలు కొనుగోలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మార్పీఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ సంకినేని వెంకటమాదిగ ఆరోపించారు. శుక్రవారం మండలకేంద్రంలో సంఘం ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళారులతో కుమ్మక్కైన వర్ధన్నపేట పశువైద్యాధికారి జేడీ సహకారంతో వ్యాధులకు గురైన నాసిరకం గొర్రెలను కొనుగోలు చేసి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని తనజేబులో వేసుకున్నారన్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా యూనిట్‌లో ఉండాల్సిన 20 ఆడ గొర్రెలు, ఒక మగ గొర్రె ఉండాల్సి ఉండగా వయసు పైబడిన వాటిని కొనుగోలు చేసి పంపిణీ చేశారన్నారు. పశుసంవర్ధక శాఖ జేడీ వెంకయ్యానాయుడు సహకారంతో సహకారంతో లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడడం దారుణమన్నారు. పంపిణీ చేసిన గొర్రెలు వివిధ వ్యాధులతో మృత్యువాత పడుతూ గొల్ల, కురుమలను ఆర్థికంగా దెబ్బతీశాయని ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలిపినప్పటికీ పశువైద్యాధికారులు స్పందించక పోవడం హేయమన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో కలెక్టర్ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఈరెల్లి శ్రీనివాస్, ఐత కరుణాకర్, ఇలవెల్లి అనిల్, ఎలికట్టె బాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు


ఏనుగల్లులో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

పర్వతగిరి : మండలంలోని పలు పాఠశాలల్లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏనుగల్లులోని ప్రాథమిక పాఠశాలలో శ్రీశారద బాలసంస్కార్ కేంద్రం విద్యాసెంటర్‌లో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాలు ధరించి నాటిక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే వేడుకలను చేపట్టారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో వందేమాతరం ఇన్‌చార్జి శ్రీశైలం, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడల్లో ప్రజ్ఞ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

నర్సంపేట టౌన్ : జాతీయ స్థాయి రూరల్-2వ ఒలంపిక్ క్రీడోత్సవాల్లో భాగంగా ఉత్తరప్రదేశ్‌లో జూలై 29నుంచి 31వరకు నిర్వహించిన క్రీడోత్సవాల్లో నర్సంపేటలోని ప్రజ్ఞ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటి బంగారు, వెండి పతకాలను సాధించారు. ఈ కళాశాలకు చెందిన దొడ్డబోయిన తేజ ఖోఖో పోటీల్లో బంగారు, బాదావత్ వినోద్, గుగులోతు నాగరాజు కబడ్డీ పోటీల్లో వెండి పతకాన్ని సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నీలారపు నరేందర్ తెలిపారు. వాలీబాల్ పోటీల్లో రణదీర్ సిల్వర్ మెడల్‌ను సాధించారన్నారు.

ఈ సందర్భంగా శుక్రవారం జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభను చాటిన విద్యార్థులను నరేందర్‌తో పాటు డైరెక్టర్లు జయపాల్‌రెడ్డి, సాంబరాతి మల్లేషం, కంచ కుమారస్వామి, పాక సారంగపాణి అభినందించారు.



WANTED
★ Wanted Trained & Experienced P.ET & Telugu Teacher for I to VII Classes Intrested Candidates Can Contact: 9440150436
AJW- 10906

WANTED
★ WGL లో ప్రముఖ ఆసుపత్రి ఫార్మసీలో కంప్యూటర్ ఆపరేటర్స్ & హెల్పర్స్‌గా పనిచేయుటకు అనుభవంగల అభ్యర్థులు కావలెను. సంప్ర: 9491326286, 9000363463
AJW-226

WANTED
★ ప్రముఖ రెసిడెన్సియల్ విద్యసంస్థలో వంటచేయుటకు ఆడవంట మనిషి కావలెను. హాస్టల్‌లో ఉండేవారికి ప్రాధాన్యత. IV & V Class to Teach EVS & Maths Female వార్డెన్స్ కావలెను. Cell: 9963203554, 9542692397
AJW-395691

డ్రైవర్ కావలెను
★ హన్మకొండ స్వచ్ఛంద సంస్థ స్కూల్ కొరకు బ్యాడ్జి ఉండి 40 సం॥ పై వయస్సు కలిగి ఉన్నవారు మరియు 24గం॥ స్వచ్ఛంద సంస్థలో ఉండేవారు డ్రైవర్ కావలెను. సంప్ర: 9849038142
AJW-5937

WANTED
★ హన్మకొండ లోకల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్‌లు, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 8000/- నుండి 10.000/- వరకు. సంప్ర: 8297193237
AJW-395692

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్‌లో సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ స్త్రీలు / పురుషులు కావలెను. జీతం: 8000/- నుండి 12000/- వరకు. సంప్ర: 8297193271
AJW-395693

కావలెను
★ నర్సంపేట పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు (ఐడియా కంపెనీ) లో యువతీ, యువకులు కావలెను. మంచి జీతంతో పాటు ఇన్సెంటివ్ కలదు. ఆసక్తి గలవారు ఆ క్రింది నెంబర్‌కి సంప్ర: 9912001471
AJW- 395720

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

HOUSE FOR SALE
★ 50 లక్షలకే ఉప్పల్ దగ్గర H.M.D.A అప్రూవుడ్‌తో Delux IN.D.P బీబీనగర్‌లో I.N.D.P House's 16 లక్షలకే ఫుల్ ఫర్నిచర్ కలవు. సంప్ర: 9010230303
AJW-395829

కుడా లే అవుట్ ప్లాట్లకై
★ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లే అవుట్ ప్లాట్ల కై సం.ప్ర : 9032111600
AJW-386969

PLOT FOR SALE
★ నర్సంపేట్ రోడ్ జాన్‌పీరీలు పెట్రోల్‌పంప్ ప్రక్కన మేన్‌రోడ్‌కు 565 గజాల North Facing ప్లాట్ అమ్మకానికి కలదు, సంప్ర: 8008552558
AJW-10838

PLOTS FOR SALE
★ వరంగల్ భట్టుపల్లిలో వైష్ణవి ఎన్ క్లేవ్ మరియు ఆవాస ఎన్ క్లేవ్‌లో కూడా లే అవుట్ ప్లాట్లు అమ్మబడును. సంప్ర : 7660008666, 8897157403
AJW- 22796

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/డిగ్రీ
★ కేవలము 21/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, Phd పూర్తి Eligible for Govt & Private Jobs C/o DSR కాలేజీ HNK. Cell: 9346634381
AJW-10903

MBBS / BDS సీట్ల కొరకు సంప్రదించగలరు
★ MBBS / BDS సీట్ల కొరకు సంప్రదించగలరు. Note: Neet Qualified Mobile No: 9000256006
AJW-10907

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

SEXOLOGIST
★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099
AJW-5935

FREEDOM OFFER
★ Freedom Offer : ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఎటువంటి ఫీజు లేదు. 200 స్టూడెంట్స్‌కి మాత్రమే. Softech Computers, HNK విద్యార్థి కంప్యూటర్స్. WGL 9290363636
AJW-10893

మేరి క్యాండిల్స్
★ మా వద్ద క్యాండిల్ తయారి శిక్షణ ఇవ్వబడును. And 100% బై బ్యాక్ సౌకర్యం కలదు. 250/- రుసుము వర్తించును. హోమ్‌నీడ్స్ తయారి శిక్షణ ఇవ్వబడును. Hnk సంప్ర: 8297263586, 8074135594
AJW-395887

పర్సనల్ లోన్స్
★ Govt, Pvt ఉద్యోగస్తులకు పర్సనల్ లోన్స్ ఇవ్వబడును మరియు బిజినెస్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, Housing లోన్స్, పర్చేసింగ్ లోన్స్, కన్‌స్ట్రక్షన్ లోన్స్ మరియు వ్యవసాయ (అగ్రికల్చర్) మార్టిగేజ్ లోన్స్ ఇవ్వబడును. HNK Cell: 7036139928
AJW-911

లోన్స్
★ Govt & Pvt బ్యాంక్‌లో పర్సనల్, మార్టిగేజ్, బిజినెస్ & హోమ్‌లోన్స్ చేయబడును. సివిల్స్ ప్రాబ్లమ్ ఉన్న చేయబడును. సంప్ర: 7207182367, 7989382686
AJW-395695

కేవలము 3 నెలల్లోనే డిగ్రీ
★ కేవలము 3 నెలల్లో B.A, B.Com, B.Sc, డిప్లొమా B.Tech, M.Tech పూర్తి చేసుకోవచ్చు. UGC (Approved) Cont: శ్రీ వైష్ణవి ఎడ్యుకేషనల్ అకాడమి, మయూరిమాల్, నయిమ్‌నగర్ HNK. Cell: 9866157999, 0870-2557999
AJW-10886

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
9985406217
వరంగల్
9985406505
9985406150
జనగామ
9985406775
మహబూబాబాద్
9985408211
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

మార్కెట్ ధరలు (11-08-2017)
కూరగాయల ధరలు (10 కిలోలకు)

పేరు	కనిష్ఠ	గరిష్ఠ
టమాట	380	400
పచ్చిమిర్చి	300	320
దేశిచిక్కుడు	360	380
గోరుచిక్కుడు	280	300
క్యాబేజీ	180	200
కంద	300	320
బెండకాయ	180	200
కాకరకాయ	280	300
ఫ్లవర్	450	470
వంకాయ/చెమ్కి	350	370
బిన్నీస్	500	520
క్యారట్ (హైదరాబాద్)	600	620
కీర దోసకాయ	280	300
బీట్‌రూట్	400	420
ఆలుగడ్డ	180	200
చామగడ్డ	300	320
బీర్యాకాయ	280	300
దోసకాయ	160	180
దొండకాయ	180	200
ధాన్యం (100 కిలోలు)		
మక్కలు కొత్తవి (వ్యాపారస్తులు)	1201	1550
మినుములు	4311	4311
వేరుశనగ(1-4-2014 నుంచి)	2200	4400
కందులు కొత్తవి	2855	3931
పెసర్లు	3886	3886
ఆలుచందలు (నల్లవి)	1350	1350
ఆలుచందలు (ఎర్రవి)	4055	4055
ఆముదాలు	3311	3311
శనిగలు	2885	5355
పత్తి (వ్యాపారస్తులు)	4600	5015
పసుపు (కాడి)	6600	7400
గోల	6300	7000
తేజ	1800	4700
వండర్‌హాట్	1200	2000
మిర్చి (తాలు)	500	1000
పప్పులు క్వింటాల్‌కు		
కంది పప్పు	4900	6000
పెసరపప్పు	5800	6800
మైసూర్ పప్పు	4900	5500
శనిగపప్పు	6000	7300
చక్కెర	1920	2100
ఉల్లగడ్డలు	800	900
బియ్యం		
దొడ్డురకం	1900	2500
విజయమసూరి	4000	4300
-స్టీల్, సిమెంట్ ధరలు		
సిమెంట్(బస్తాకు)	320	330
స్టీల్ (వైజాగ్)	4400	4550
టిఎంటి	3550	3650
నూనెలు కిలో...రూ.		
పల్లినూనె	95.00	100.00
పామోలిన్	58.00	60.00
కాటన్‌సీడ్	59.00	60.00
రైస్‌బ్రాన్	75.00	77.00
గోల్డ్‌డ్రాప్ ప్యాకెట్	85.00	89.00
పామోలిన్ ప్యాకెట్	60.	62.00
కర్నూల్ ప్యాకెట్	115.00	120.00
-బులియన్ మార్కెట్ (10 గ్రాములు)		
బంగారం		30.500
వెండి		41.500

ధరలు
నెక్ ధర 100 కోడిగుడ్లకు రూ. 315
-వరంగల్ టౌన్..

సినిమాలు
● **పరకాల**
జయ డీలక్స్ : జయ జానకీ నాయక
కాకతీయ : నేనే రాజు నేనే మంత్రి
నటరాజ్ : నక్షత్రం

● **నర్సంపేట**
రాంరాజ్: : నక్షత్రం
జయశ్రీ : ఫిదా
అరవింద : గౌతమ్‌నంద

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పని చేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్నాం

అన్ని జైళ్లను ఆధునీకరిస్తున్నాం..

గణనీయంగా తగ్గిన నేరస్తుల సంఖ్య

రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ



సెంట్రల్ జైలు ఆవరణలో పర్యటిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ నర్సింహ

వరంగల్ అర్బన్ క్రైం : తెలంగాణలోని అన్ని జైళ్లలో శిక్ష అనుభవించి విడుదలైన ఖైదీలు మానసికంగా, శారీరకంగా కుంగిపోకుండా ఉండేందుకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ అన్నారు. ఇటీవల ఐజీగా పదోన్నతి పొందిన ఆయన శుక్రవారం వరంగల్ సెంట్రల్ జైలుకు తొలిసారిగా వచ్చారు. సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి జైలులో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జైలు ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఐజీ మాట్లాడుతూ రాష్ట్ర జైళ్ల శాఖ విధి విధానాల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు.

డీజీ వీకే సింగ్ నేతృత్వంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఖైదీల సంక్షేమం కోసం పలు సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. ఖైదీల మానసిక పరివర్తనలో మార్పు తేవడానికి 'ఉన్నతి' కార్యక్రమం చేపట్టడంతో విడుదలైన వారు జైలుకు రావాలంటేనే అనాసక్తి చూపుతున్నారన్నారు. అలాగే జైళ్లలో ఖైదీల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు. 2016లో కేసీఆర్ ప్రభుత్వం 250మంది ఖైదీలకు సత్ప్రవర్తన కింద క్షమాభిక్ష పెట్టి విడుదల చేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జైళ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ.10కోట్ల ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయగా జిల్లా జైళ్లు, సబ్ జైళ్లలో సీసీకెమెరాలు, వైర్‌లెస్ సెట్లు, అధునాతన సాంకేతిక పరికరాలు అమర్చినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని జైళ్లు కారాగారాలుగా కాకుండా కర్మాగారాలుగా విలసిల్లుతున్నాయని ఐజీ నర్సింహ తెలిపారు. ఇక్కడ తయారైన స్టీల్, ఉడ్ ఫర్నిచర్, డ్రెస్ దేశ వ్యాప్తంగా 'మైనేషన్' పేరుతో మంచి విక్రయాలు జరుగుతున్నాయన్నారు. గతంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో 3 పెట్రోల్ పంపులుఉండగా, ఇప్పుడు 15కు చేరాయని, మరికొద్ది రోజుల్లో 100 పెట్రోల్ పంపులకు చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జైళ్లలో వందకు వంద శాతం అక్షరాస్యత కార్యక్రమం చేపడుతూ గ్రాండ్ విజన్‌లో భాగంగా ఎంప్లాయిమెంట్ జనరేట్ చేస్తున్నామన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఖైదీల కుటుంబాలకు, పిల్లల పెళ్లిళ్లు, చదువులకు రుణాలు ఇచ్చే సదుపాయం లేదని గుర్తు చేశారు. జైళ్ల శాఖ పెట్రోల్ పంపులలో విడుదలైన ఖైదీలకు పట్టణాల్లో రూ.12వేలు గ్రామీణ ప్రాంతాల్లో రూ.9వేల వేతనం ఇస్తున్నామని చెప్పారు. అలాగే 2018లో కొందరు క్రమశిక్షణ కలిగిన ఖైదీల విడుదల కోసం డీజీ ప్రత్యేక కమిటీని వేశారన్నారని ఆయన వివరించారు. అలాగే చర్లపల్లిలో కారాగారంలో నడుస్తున్న 'ఆయుర్వేద విలేజ్' ద్వారా నెలకు రూ.4లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. కాగా, విడుదలైన ఖైదీలకు జైళ్ల శాఖ ఆశాజ్యోతిగా వెలుగుతుందని ఐజీ నర్సింహ పేర్కొన్నారు.

16న రూరల్ జిల్లాకు సీఎం కేసీఆర్

సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన

వరంగల్ రూరల్ జిల్లా కేంద్రంపై రానున్న స్పష్టత?



వరంగల్ రూరల్, ఆంధ్రజ్యోతి : ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈ నెల 16న వరంగల్ రూరల్ జిల్లాకు రానున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పర్యటన ఖరారైంది. సంగెం మండలంలోని చింతలపెల్లి గ్రామంలో ఏర్పాటుచేయనున్న టెక్స్‌టైల్ పార్కు శంకుస్థాపనకు సీఎం వస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. 1200 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే టెక్స్‌టైల్ పార్కుకు ఇప్పటికే స్థల సేకరణ సహా మిగతా పనులన్నింటినీ అధికారులు పూర్తిచేశారు. శంకుస్థాపన తర్వాత పనులు శరవేగంగా సాగనున్నాయి. ఈ పార్కుతో లక్ష మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే తెలంగాణ నుంచి సూరత్, ఇతర ప్రాంతాలకు ప్రతీ ఏటా జరిగే వలసలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుంచి చేనేత కార్మికుల బతుకులను బాగు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలు చేనేతలకు ఉపాధి కల్పించేవిధంగా ఉన్నాయి. పాఠశాలలు, కళాశాలలు హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు,రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా వారికి అందించే దుస్తులను అందించే బాధ్యతలను స్థానిక నేతన్నలకు అప్పగిస్తున్నారు. ఈక్రమంలో రూరల్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్కును ప్రారంభిస్తే లక్ష మందికిఉపాధితో పాటు జిల్లాకు పార్కు తలమాణికం కానుంది.

జిల్లా కేంద్రంపై రానున్న స్పష్టత..

టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన అనంతరం నిర్వహించే బహిరంగ సభలో సీఎం రూరల్ జిల్లా కేంద్రంపై స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మొగిలిచర్లలో కలెక్టరేట్‌ఏర్పాటును ఉపసంహరించుకున్న ప్రభుత్వం జిల్లా కేంద్రాన్ని అజంజాహి మిల్లులో ఖరారు చేసే అవకాశాలున్నాయి. ఈ మేరకు 16న స్పష్టమైన ఆదేశాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా ప్రజలు భావిస్తున్నారు.

ఎట్టకేలకు పరిశ్రమకు అడుగులు..

జిల్లాలో వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు ఎట్టకేలకు అడుగులు పడుతున్నాయి. టెక్స్‌టైల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం రూ.1200 కోట్లు అందిస్తున్నందున కేంద్ర జౌళి శాఖ మంత్రి స్మృతిఇరానీని సైతం శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని బీజేపీ నేతలు అంటున్నారు. కేంద్ర మంత్రిని ఆహ్వానించకపోతే శంకుస్థాపనను అడ్డుకుంటామంటున్నారు.

కోటగుళ్ల శిల్పసంపద అద్భుతం

అమెరికా ప్రొఫెసర్ వ్యాగనర్

గణపురం(జయశంకర్ జిల్లా) : గణపురం మండల కేంద్రంలో కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల(గణపేశ్వరాలయం) శిల్ప కళా సంపద అద్భుతమని అమెరికా ప్రొఫెసర్ ఫిలప్ బి వ్యాగనర్ అన్నారు. పురావస్తుశాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ రంగాచార్యులతో కలిసి శుక్రవారం ఆయన కోటగుళ్లను సందర్శించారు. అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీకి చెందిన తాను డక్కన్ హెరిటేజ్ ఫౌండేషన్ సహకారంతో గైడ్ ఆన్ కాకతీయ మార్నమెంట్స్ అనే పుస్తక రచనలో భాగంగా కోటగుళ్లను సందర్శించడం జరిగిందని తెలిపారు.

కాకతీయుల శిల్ప సంపదకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి టూర్ గైడ్ అండ్ కాకతీయ హెరిటేజ్ బుక్‌ను తయారు చేస్తున్నామని ఆయన చెప్పారు. దానిలో భాగంగా పురాతన ఆలయాల వివరాలు తెలుసుకోవడంతో పాటు వాటి చిత్రాలను పుస్తకంలో పొందుపర్చడానికి ఫొటోలు తీస్తున్నామన్నారు. ఇందుకోసం అనుభవజ్ఞులైన ఫొటోగ్రాఫర్లను హంపీ నుంచి తీసుకురావడం జరిగిందని ప్రొఫెసర్ ఫిలప్ బి వ్యాగనర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు సురేంద్రనాథ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతోనే విజయం

వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్



మాట్లాడుతున్న బీవీ పట్టాభిరామ్

నిట్‌క్యాంపస్(కాజీపేట) : విద్యార్థులు ఏ రంగంలో ఎదగాలనుకున్నా ఆత్మవిశ్వాసం ఉంటేనే విజయం సాధిస్తారని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ అన్నారు. కాజీపేటలోని నిట్ ఆడిటోరియంలో శుక్రవారం సామాజిక సంస్థ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మూడు రోజుల వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల కార్యక్రమం ప్రారంభమైంది. సంస్థ నిర్వాహకుడు గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీవీ పట్టాభిరామ్ హాజరై మాట్లాడారు. కష్టపడటంలో విద్యార్థులు రాజీ పడకూడదని అన్నారు. విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకునే మార్గాలను అవలంభించాలని సూచించారు. ఎవరైనా మానసిక స్థితిగతులను క్రమపద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు.

నిట్ డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కెరియర్‌లో ఎదగాలంటే నిరంతర కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయకుమార్, కార్పొరేటర్ గుండా ప్రకాశ్‌రావు, ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వర్‌రావు, డాక్టర్ చిరంజీవి, జగన్ గురూజీ, ఇంపాక్ట్ శిక్షకులు కొత్తగట్టు అశోక్, పృథ్వీరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు

మూడు రోజులు సెలవులు

వరంగల్ టౌన్ : వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ కొంపల్లి ధర్మరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాధారణ సెలవు, సోమవారం కృష్ణాష్టమి, మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కెట్‌కు సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లా రైతులు గమనించాలని ఆయన కోరారు.

ఎస్సారెస్పీ కాదు...టీఆర్ఎస్ పునరుజ్జీవ సభ

● ప్రజల పక్షాన మాట్లాడితే ప్రాజెక్టులను అడ్డుకున్నట్టా.. ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి

కలెక్టరేట్(వరంగల్ అర్బన్): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టింది ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం కాదని... అది టీఆర్ఎస్ పునరుజ్జీవ సభ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. గత మూడు రోజులుగా ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. హన్మకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకం కాదని...పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం వృథా చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణకే తలమాణికం అయిన శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే అన్యాయం జరిగిందన్నారు. మహారాష్ట్రతో 'మహా'ఒప్పందం అన్న టీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడానికి చూస్తోందన్నారు. తుమ్మిడిహట్టి నుంచి 160 టీఎంసీల నీటిని తెలంగాణ వాడుకోవడానికి మహారాష్ట్ర అభ్యంతరం తెలుపలేదన్నారు. తుమ్మిడిహట్టి ఎత్తు పెంచితే 1800 ఎకరాలు ముంపునకు గురవుతున్నాయని ఎత్తు 148 అడుగులకు ఒప్పుకోవడం వలన తెలంగాణ ప్రజలు భారీ ఎత్తున నష్టపోవాల్సి వస్తోందన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ఇప్పటి వరకు పూర్తిచేయని తెలంగాణసర్కార్ రీడిజైన్ పేరుతో ఆంధ్రావాళ్ళకు కాంట్రాక్టులు అప్పగిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయండని అడిగితే ప్రతిపక్షాలు ప్రాజెక్టులు అడ్డుకుంటున్నాయని అనడం సరైంది కాదన్నారు. కుట్రపూరిత ఆలోచనలతో ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నేరేళ్ళ ఘటన జరిగిన నెలరోజులకు మంత్రి కేటీఆర్ వెళ్ళడం సిగ్గుచేటన్నారు.

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ మల్లేశం మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారంలోకి రాకముందు ప్రజల అభిప్రాయంమేరకే నిర్ణయాలు తీసుకుంటానని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజా ధనాన్ని దండుకోవడం కోసం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు ప్రారంభించారని అనుమానం వ్యక్తం చేశారు. తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ విఫలమయ్యారని, రాజరిక పాలన తప్ప ప్రజాస్వామ్య పాలన రాష్ట్రంలో లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు కొండెం మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి అశోక్, టీఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోతు సంతోష్ నాయక్, మార్గం సారంగం, బైరపాక ప్రభాకర్, సతీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నేరేళ్ల ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి

శ్రీరాంసాగర్ కాదు.. సీఎం రాజకీయ పునరుజ్జీవ సభ : మాజీ చీఫ్ విప్ గండ్ర


మాట్లాడుతున్న గండ్ర

వరంగల్ సిటీ : సిరిసిల్ల జిల్లా నేరేళ్లలో దళితులు, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అమానుషదాడులపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరపాలని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండ వడ్డెపల్లిలోని తననివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడారు. నేరేళ్ల ఘటనపై కాంగ్రెస్ నిరసన తెలిపితే రాద్ధాంతం అన్న మంత్రి కేటీఆర్.. ఎస్ఐని ఎందుకు సస్పెండ్ చేశారో తెలపాలన్నారు. కాంగ్రెస్ నేతలను టూరిస్టులన్న కేటీఆర్.. ఇప్పుడేం చెబుతారని ప్రశ్నించారు. ఎస్ఐ సస్పెండ్‌తో సరిపోదని సిరిసిల్ల ఎస్పీని సస్పెండ్ చేయాలని రమణారెడ్డి డిమాండ్ చేశారు. 2గంటల పాటు మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం కేసీఆర్.. నేరేళ్ల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

టీఆర్ఎస్ డౌన్‌ఫాల్ అవుతుందని, కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి సీఎం కేసీఆర్ శ్రీరాంసాగర్ పునరుజ్జీవ సభ నిర్వహించారని రమణారెడ్డి విమర్శించారు. పోచంపాడు సభను కేసీఆర్ రాజకీయ పునరుజ్జీవం కోసం పెట్టుకున్న సభగా అభివర్ణించారు. నాడు టీఆర్ఎస్‌ను దూషించి పదవుల కోసం ఆ పార్టీలో చేరిన తలసాని శ్రీనివాస్ యాదవ్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు నైతికతను మరిచి ఇతరులను దూషిస్తున్నారని మండిపడ్డారు.

నేతలు పశ్చాతాపపడుతున్నారు..

కాంగ్రెస్‌లోకి తిరిగి డి.శ్రీనివాస్ వస్తున్నారనే ప్రచారంపై రమణారెడ్డి స్పందిస్తూ.. టీఆర్ఎస్‌లోకి వెళ్లిన కాంగ్రెస్ నేతలంతా పశ్చాతాపపడుతున్నారని అన్నారు. 'ఘర్ వాపసీ' ఆరంభం కానుందని రమణారెడ్డి మీడియా ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, వీసం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

101 కిలోల ఎండు గంజాయి పట్టివేత

ఆరుగురు నిందితుల అరెస్టు

పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడి


స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితుల అరెస్టు చూపిస్తున్న సీపీ సుధీర్‌బాబు

వరంగల్ అర్బన్ క్రైం: వరంగల్ కమిషనరేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన నార్కొటిక్స్ విభాగం పోలీసులు రూ.5లక్షల విలువైన ఎండు గంజాయిని పట్టుకున్నట్లు పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబు తెలిపారు. హన్మకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని ప్రదర్శించి నిందితుల అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన బానోతు సక్రూ, మెరుగు గణేష్ అలియాస్ గణపతి, నర్సంపేట మండలం ముత్తోజీపేట కొండసముద్రంకు చెందిన దరావత్ వీరన్న, నర్సంపేట మండలం దాసరిపల్లెకు చెందిన ముద్దం చిన్నమల్లు, కూకట్ల ఐలయ్యలతో పాటు శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన రూపిరెడ్డి బుచ్చిరెడ్డిలు గత ఖరీఫ్ సీజన్‌లో తమ వ్యవసాయ భూముల్లో పత్తి, మిరప పంటల్లో మిశ్రమ పంటగా గంజాయిని సాగు చేశారు. అయితే గంజాయిని శుద్ధిచేసి ఇళ్లలో భద్రపర్చారు.

ఇటీవల కమిషనరేట్ పరిధిలో ఏర్పడిన నార్కొటిక్స్ అధికారులకు పక్కా సమాచారం అందడంతో స్థానిక పోలీసు సిబ్బంది సహకారంతో గంజాయి సాగుదారుల ఇళ్లపై మూకుమ్మడిగా దాడులు చేశారు. ఈ దాడుల్లో దీక్షకుంటలో 42కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అదేవిధంగా నర్సంపేట దాసరిపల్లిలో 39కిలోల గంజాయిని పట్టుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పత్తిపాక గ్రామంలో 20కిలోల గంజాయిని పట్టుకుని ఒకరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. మొత్తంగా ఆరుగురు వ్యక్తుల నుంచి 101కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు సీపీ వెల్లడించారు. ఈ మేరకు గంజాయి సాగుదారులను అదుపులోకి తీసుకుని విచారించగా వ్యవసాయ భూముల్లో సాగు చేసిన గంజాయిని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు కొనుగోలు చేసి తీసుకెళ్తారని చెప్పారన్నారు. డీజీపీ అనురాగ్‌శర్మ ఆదేశాల మేరకు కమిషనరేట్‌లో నార్కొటిక్స్ విభాగం ఏర్పాటు చేశామని, కొద్ది రోజుల్లోనే సత్ఫలితాలు వస్తున్నాయని సీపీ సంతోషం వ్యక్తం చేశారు. కమిషనరేట్ పరిధిలో ఎక్కడైనా గంజాయి అమ్మకాలు జరిపినా లేదా పండించినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం గంజాయితో పట్టుబడిన వారిపై కేసు తీవ్రత ఆధారంగా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. కాగా, గంజాయి పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు. ఈ సమావేశంలో కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ ఇస్మాయిల్, నర్సంపేట రూరల్, అర్బన్ సీఐలు బోనాల కిషన్, కొత్తదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.




నవదంపతులను ఆశీర్వదిస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు నాయిని, అల్లోల, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

స్పీకర్ కుమారుడి వివాహానికి సీఎం

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి చిన్నకుమారుడు క్రాంతికుమార్ వివాహానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ కేఎల్‌సీసీ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన వివాహ మహోత్సవానికి కేసీఆర్ హాజరై నవదంపతులు క్రాంతికుమార్, నవ్యలను ఆశీర్వదించారు. అలాగే మంత్రులు కేటీఆర్, ఈటల రాజేందర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, రసమయి బాలకిషన్, సినీ ప్రముఖులు రామోజీరావు, చిరంజీవి, సుమన్, బ్రహ్మానందంతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై నవదంపతులను ఆశీర్వదించారు.

మహాకాళిగా రుద్రేశ్వరుడు

శ్రావణ శుక్రవారం ప్రత్యేక అలంకరణ

మంచిర్యాల కలెక్టర్ దంపతులు

వరంగల్ కల్చరల్ : వరంగల్ మహానగరంలోని ప్రసిద్ధ వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో పవిత్ర శ్రావణ మాసంలో శుక్రవారం వేళ రుద్రేశ్వరుని హరిద్రాచూర్ణ కుంకుమలేపనంతో మహాకాళి ఆకారంగా అలంకరింపచేసి భక్తుల దర్శనానికి అనుమతించారు. ఆలయ వేదపండితుడు గంగు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో మహాకాళి ఆకారంలో పరమశివున్ని కాళి, సరస్వతి, మహాలక్ష్మి దేవతగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో అమ్మవారిని దర్శించిన భక్తులందరికీ ధన, కనక వస్తు, వాహనాలు సమకూరి దరిద్ర బాధలన్నీ తొలగిపోతాయని గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. అమ్మవారికి భక్తులు పసుపు, కుంకుమ, వస్త్రాలు, గాజులు కానుకగా సమర్పించారు. వేయి స్తంభాల రుద్రేశ్వరాలయాన్ని శుక్రవారం సాయంత్రం మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





సమావేశంలో మాట్లాడుతున్న పోటీల నిర్వాహకుడు ఊరుగొండ చంద్రశేఖర్

వరంగల్‌లో జాతీయ స్థాయి కరాటే పోటీలు

మామునూరు(వరంగల్): గ్రేటర్ వరంగల్‌లోని మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 13వ తేదీన నాలుగో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించనున్నట్లు గురు షాటోకాన్ కరాటే అకాడమీ చైర్మన్, పోటీల నిర్వాహకుడు ఊరుగొండ చంద్రశేఖర్ తెలిపారు. ఖిలావరంగల్ మండలం తిమ్మాపురం శివారులోని వీఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీల్లో ఢిల్లీ, ముంబయి, పంజాబ్, హరియాణా, చండీఘడ్ తదితర రాష్ట్రాలకు చెందిన సుమారు 900 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. స్పారింగ్ విభాగంలో బెల్ట్, వయస్సు, బరువు ఆధారంగా పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ స్వర్ణం, ద్వితీయ రజతం, తృతీయ బహుమతిగా కాంస్య పతకాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. బాలికలు, బాలురకు గ్రాండ్ ఛాంపియన్ షిప్ కింద రూ.5వేల నగదుతో పాటు ట్రోఫీ అందజేస్తామని చెప్పారు. ఈ పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు నగరంలోని వివిధ హోటళ్లలో బస ఏర్పాటు చేయనున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో కరాటే షాటోకాన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బైరి మహేందర్, గణపాక రవి, బంగారి లక్ష్మణ్, రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ చీకటి సమ్మయ్య, ఊరుగొండ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

'వీఆర్వో మృతికి కారకులను సస్పెండ్ చేయాలి'

శాయంపేట : తహరాపూర్ వీఆర్వో మహేందర్ మృతికి కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని టీజేఏసీ డివిజన్ కన్వీనర్ దామెర రాజేందర్ డిమాండ్ చేశారు. శాయంపేట మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్వో ఆత్మహత్య చేసుకుని ఐదు రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. అలాగే మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేసి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు కాళేశ్వరం నర్సయ్య, కత్తి వెంకటేష్, నాగుల కుమార్, గజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

◆ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కూసం రాజమౌళి



సమావేశంలో మాట్లాడుతున్న కూసం రాజమౌళి

గీసుగొండ : ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న కౌలుదారులకు వెంటనే గుర్తింపు కార్డులు అందచేసి బ్యాంకురుణాలు అందించే విధంగా చూడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కూసం రాజమౌళి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గంగదేవిపల్లిలో రైతు సంఘం ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలుదారులు దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో అందచేయాలని కోరారు. జిల్లాలో 25 వేలమంది భూమి కౌలుదారులు ఉన్నట్లు చెప్పారు. 282జీవో ప్రకారం కౌలుదారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి.. వారికి ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రుణాలు అందించాల్సి ఉండగా.. అధికారులు ఇప్పటి వరకు ఒక్కరికి కూడా గుర్తింపుకార్డు ఇవ్వలేదని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు రకరకాలు కుంటిసాకులు తెలుపుతూ అన్నంపెట్టే రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల కౌలురైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి, తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూ అధీకృత చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి పెద్దారపు రమేష్, నాయకులు పోడేటి బాబు, రాజిరెడ్డి, మల్లారెడ్డి, రవీందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ విద్యార్థులను ఎంపిక చేస్తున్న సుబేదార్ వీరాంజనేయులు

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

గీసుగొండ : ధర్మారం జడ్పీ పాఠశాలలో ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపికను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 50మంది విద్యార్థులను ఎన్‌సీసీ కోసం ఎంపిక చేయగా అందులో 33మంది బాలురు, 17మంది బాలికలు ఉన్నట్లు హెచ్‌ఎం తీగెల సుజాత తెలిపారు. 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ జిల్లా కోఆర్డినేటర్ కొల్లూరు ప్రకాశం, సుబేదార్ ఎస్.వీరాంజనేయులు, ప్రకాష్‌గవాడే, ఉపాధ్యాయురాలు ప్రసూనరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

'బ్యాంకు మిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

దామెర : ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యాంకు మిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నర్మద కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం దామెరలో బ్యాంకు మిత్ర ఖాతాలను ప్రారంభించారు. బ్యాంకు మిత్ర మేడిపెల్లి రవీందర్, ఎఫ్‌ఏ సారంగపాణి, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించాలి'

దామెర : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 15న ఆయా గ్రామాల్లో స్వచ్ఛతా ర్యాలీలు నిర్వహించాలని ఎంపీడీవో నర్మద ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు స్వచ్ఛ గ్రామం పేరుతో వారి గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. ఈ ర్యాలీల్లో పాఠశాలల్లోని విద్యార్థులతో పాటు వివిధ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనేలా చొరవ చూపాలని ఆమె సూచించారు.



విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న పరకాల ఏసీపీ సుధీంద్ర

'విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి'

శాయంపేట : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని పరకాల ఏసీపీ సుధీంద్ర సూచించారు. మాందారిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 30మంది విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడానికి షూస్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాపులకనపర్తిలో మొక్కను నాటుతున్న డీసీవో పద్మ

'ప్రజలందరూ మొక్కలను నాటాలి'

సంగెం : ప్రజలందరూ స్వచ్ఛందంగా మొక్కలను నాటాలని డీసీవో పద్మ అన్నారు. కాపులకనపర్తిలోని సొసైటీ పరిధిలో డీసీవో పద్మ, చైర్మన్ అచ్చ రామన్న, వైస్ చైర్మన్ కిశోర్ యాదవ్, డీఈవో చంద్ర మౌళి, బ్యాంకు చీఫ్ రీజినల్ మేనేజర్ కనకదుర్గ, మేనేజర్ సుబ్బారావు, డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, సదయ్య, బాబు శుక్రవారం మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ రోజురోజుకు పెరుతున్న కాలుష్య నివారణ కోసం మొక్కలను నాటకుంటే భావితరాలపై వేటు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

16న శాయంపేట మండల సర్వసభ్య సమావేశం

శాయంపేట : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 16వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలపై చర్చించనున్న క్రమంలో అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. ప్రజాప్రతినిధులు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

'ఓడీఎఫ్ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలి'

ఆత్మకూరు : వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న ఓడీఎఫ్ గ్రామాల్లో ప్రజలతో కలసి అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీలు నిర్వహించాలని ఎంపీడీవో నర్మద పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 15వ తేదీలోగా ప్రజలతో కలసి ర్యాలీలు నిర్వహించాలన్నారు. గూడెప్పాడ్, నాగయ్యపల్లి, తిరుమలగిరి ఓడీఎఫ్‌గా గ్రామాలు ఎంపికయ్యాయన్నారు.

'పాపన్న జయంతిని నిర్వహించాలి'

ఆత్మకూరు : రజాకార్లను, పెత్తందారులను ఎదిరించిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని గౌడ సంఘం నేతలు గండు రామకృష్ణగౌడ్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామగ్రామాన గీత కార్మికులు సర్వాయిపాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించాలని కోరారు. గౌడ సంఘం నేతలు ఎరుకొండ మధుకర్‌గౌడ్, బైయగాని రాజేందర్‌గౌడ్, బి.రమేష్‌గౌడ్, శ్రీశైలం, సదానందం పాల్గొన్నారు.

శ్రీశైలంకు సన్మానం



శ్రీశైలంను సన్మానిస్తున్న రైస్‌మిల్ అసోసియేషన్ నాయకులు

పరకాల : పట్టణ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ వ్యవస్థాపకుడు రామిని శ్రీశైలం కొండయ్యకు రైస్‌మిల్ జిల్లా అసోసియేషన్‌వారు హన్మకొండలో శుక్రవారం సన్మానించారు. శ్రీశైలం మే 8న సైకిల్‌యాత్రలో భాగంగా శృంగేరి, తిరుపతి, భద్రాచలం, మల్లూరు మంగపేట మీదుగా 3,200కిలోమీటర్లు నెలరోజుల పాటు యాత్ర కొనసాగించగా.. తనను అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోట సంపత్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, భూపతి ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్‌రావు, రవి, మోహన్ పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి'

పరకాల : పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్‌ఎఫ్) పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కెర ముఖేష్ కోరారు. నియోజకవర్గంలోని విద్యాసంస్థలకు శుక్రవారం బంద్ పిలుపును ఇచ్చారు. నాయకులు రాజేష్, అభి, అశోక్, సన్ని, శ్రీకాంత్, శ్రావణ్, రంజిత్, స్రవంతి, మమత, రాకేష్ పాల్గొన్నారు.



రచనలో పాల్గొన్న విద్యార్థులు

'గాంధీ ఆశయాలను కొనసాగించాలి'

దామెర : భారత జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగించాలని జిల్లా సైన్స్ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్ కోరారు. దామెరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు లేఖారచన నిర్వహించారు. ఇందులో జాతిపిత మహాత్మాగాంధీ సేవారుణం, అవనిలోని నిరాడంబరత, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులకు గాంధీ ఆశయాలకు అనుగుణంగా అభిప్రాయాలు తెలియచేయడం, లేఖారచనపై అవగాహనపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకుగానూ మొదటి బహుమతి కింద రూ.25 వేలు అందచేయనున్నట్లు తపాలా శాఖ ప్రకటించింది. అడిషనల్ సూపరింటెండెంట్ పోస్ట్ (ఏఎస్‌పీ)రమాదేవి, యాకాంబ్రం, రవికిరణ్, శివరాజ్, ప్రశాంత్‌రాజు, రాజేశ్వర్‌రావు, ఎంటీవీ ఆచార్య, రాణీసంయుక్తాదేవి, లావణ్య, సీహెచ్.సునీత, కె.రజని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు త్రీఆర్‌ను అమలు చేయాలి

మండల విద్యాశాఖ అధికారి యాదవరెడ్డి

శాయంపేట : ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో త్రీఆర్‌ను పక్కాగా అమలు చేయాలని ఎంఈవో పున్నం యాదవరెడ్డి సూచించారు. పెద్దకోడెపాక, మైలారం, శాయంపేటలోని పాఠశాలను మానిటరింగ్ సభ్యులు శ్రీనివాస్, కుమారస్వామితో కలిసి సందర్శించి త్రీఆర్ అమలును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదవడం, రాయడం, అంకగణితం సమస్యలపై చేయగలిగిన, చేయలేని వారిని రెండు గ్రూపులుగా విభజించి.. ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. నిర్దేశించిన సమయానికి పరీక్షలు నిర్వహించాలని, 60రోజుల్లో త్రీఆర్‌ను అమలు చేయాలని, అవసరమైతే మరో 10రోజులు తీసుకోవాలని కోరారు. అనంతరం తెలుగు,ఆంగ్లం, గణితం ప్రారంభ పరీక్ష పత్రాలను పరిశీలించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎం బద్దం సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రంగారెడ్డి, సదయ్య, సదానందం, రాజేష్, మొగిలి, బాపురావు, కిషన్, రాజు, కుమారస్వామి, సుజాత, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యాదవరెడ్డి


కాకతీయ పట్టణాభివృద్ధి (కుడా) పరిధిలోని గ్రామాల్లోని రైతులు దరఖాస్తు చేసుకున్న సాదాబైనామాల క్రమబద్ధీకరణ మందకొడిగా సాగుతోంది. తహసీల్దార్ కార్యాలయాల్లో ఇప్పటివరకు కొంత మేరే సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలించగా.. మిగతావి అలాగే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతి రాక సుమారు లక్ష దరఖాస్తులు పేరుకుపోయాయి. కుడా పరిధిలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ పరిస్థితులపై ప్రత్యేక కథనం..



కొందరికి మోదం

సాదాబైనామాలు

కొందరికి ఖేదం



రైతులు వీఆర్వోలకు అందజేసిన సాదాబైనామాల దరఖాస్తులు

- సాదాబైనామాల దరఖాస్తుల స్వీకరణలో విచిత్ర పరిస్థితి
- కుడా పరిధిలోని రైతులపై ప్రభుత్వం చిన్నచూపు
- మీ సేవ దరఖాస్తులకే మోక్షం.. వీఆర్వో దరఖాస్తుల తిరస్కరణ
- ఆందోళనలో రైతులు.. అవకాశమివ్వాలని వేడుకోలు
- లక్షకు పైగా పెండింగ్‌లో దరఖాస్తులు

ఐనవోలు (వరంగల్ అర్బన్ జిల్లా)

రాష్ట్ర ప్రభుత్వం పట్టేదార్ పాస్ పుస్తకాలు లేని భూముల క్రమబద్దీకరణకు 2016 జూన్‌లో నోటిఫికేషన్ జారీచేసింది. రిజిష్ట్రేషన్ ఫీజు ప్రభుత్వమే భరించి పట్టేదార్ పాస్ పుస్తకం అందిస్తామని ప్రకటించడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. రైతులు మీ సేవ లేదా వీఆర్వోలకు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దీంతో కుడా పరిధిలోని గ్రామాల్లోని రైతులు కొందరు మీసేవలో.. ఎక్కువ మంది వీఆర్వోలకు దరఖాస్తు చేసుకున్నారు. సరిగ్గా ఇక్కడే అసలు సమస్య మొదలైంది. హైదరాబాద్ హెచ్ఎండీఏ, వరంగల్ కుడా, మున్సిపాలిటీ, కార్పొరేషన్, నగర పంచాయతీ పరిధిలోని (రాష్ట్ర వ్యాప్తంగా) గ్రామాల్లో దరఖాస్తులను తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో వీఆర్వోలు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించలేదు. అలాగే వెబ్‌సెట్‌ను కుడా ప్రభుత్వం లాక్ చేసేసింది.

సడలింపు ఇచ్చి కొర్రీ పెట్టి..

కుడా, పట్టణ, పరిధిలోని గ్రామాల్లో రైతులు గ్రామీణ నేపథ్యం ఉన్న వారేనని, వారినీ సాదాబైనామాల క్రమబద్ధీకరణ అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. దీంతో 2017 ఫిబ్రవరినెలలో రాష్ట్ర ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. గతంలో మీసేవ నుంచి దరఖాస్తు చేసుకున్నవారికే ఈ అవకాశం కల్పిస్తూ.. వీఆర్వోల దగ్గర ఉన్న దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. దీంతో వీఆర్వోల దగ్గర దరఖాస్తు చేసుకున్న రైతులు ఆందోళన చెందారు. అయితే వాస్తవంగా వీఆర్వోల దగ్గర ఉన్న దరఖాస్తులే వేల సంఖ్యలో ఉన్నాయి. ఉదాహరణకు ఐనవోలు మండలంలోని 10 రెవెన్యూ గ్రామాలకు ఒకటి సింగారం గ్రేటర్ వరంగల్‌లో విలీనం కాగా, 7 గ్రామాలు కుడా పరిధిలో ఉన్నాయి. మీసేవ నుంచి 4,687 దరఖాస్తులు వచ్చాయి. వీఆర్వోల దగ్గర ఇంకా 5 వేలకుపైగా వెబ్‌సెట్‌లో నమోదు కానివి మిగిలి ఉన్నాయి.

లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్

కుడా పరిధిలోకి అర్బన్ జిల్లాలో 11 మండలాలు, జనగామ జిల్లాలో 3, వరంగల్ రూరల్ జిల్లాలో 5 మండలాలు కలుపుకుని మొత్తం 19 మండలాలు కాగా, 181 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల నుంచి వీఆర్వోలకు వచ్చిన దరఖాస్తులు లక్ష వరకు ఉన్నాయి. కాగా, తొలుత వీఆర్వోలకు దరఖాస్తులు ఇవ్వొచ్చని ప్రభుత్వం చెప్పడం వలనే వారికి ఇచ్చామని, అలాకాక మీ సేవ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకోమని చెబితే అలాగే చేసేవారమని రైతులు పేర్కొంటున్నారు. "మా పక్కన ఉన్న భూమి రైతు మీసేవలో దరఖాస్తు చేస్తే 13-బి వచ్చింది. రేపో మాపో పట్టేదార్ పాస్ వస్తుంది.. మేము వీఆర్వోకు ఇవ్వడమే పాపమైందా" అని ఆవేదన చెందుతున్నారు. తాము కూడా సాధారణ రైతులమేనని.. ఈ శిక్ష తమకెందుకు అని రైతులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.


అడకత్తెరలో వీఆర్వోలు

రైతుల దరఖాస్తులు వీఆర్వోల మెడకు చుట్టుకున్నాయి. సాదాబైనామాల గురించి రైతులు గ్రామాల్లో వీఆర్వోలను నిలదిస్తున్నారు. దీంతో ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక వారు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు ఎప్పుడు వస్తాయా.. తమ దగ్గర ఉన్న దరఖాస్తులను ఎప్పుడు మీసేవలో అప్‌లోడ్ చేయాలా అని ఎదురు చూస్తున్నారు. గ్రామాలకు వచ్చే జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు రైతులు ఈ విషయమై ఫిర్యాదులు చేస్తుండడంతో వీఆర్వోల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. అయితే ప్రభుత్వం మూడోసారి అనుమతిస్తూ సాదాబైనామాల వెబ్‌సెట్ ఓపెన్ చేస్తే కాని వీటి పరిస్థితి పరిష్కారం అయ్యే పరిస్థితి కనిపించడంలేదు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరాం..

రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏ, కుడా పరిధిలోని గ్రామాల్లో సాదాబైనామా దరఖాస్తులను తీసుకోవద్దని సూచించింది. తరువాత సడలింపు ఇచ్చింది. కానీ అప్పుడు వెబ్‌సెట్ లాక్ అయి ఉండటంతో వీఆర్వోలు దరఖాస్తు చేయలేకపోయారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. అనుమతి కోరుతూ లేఖలు రాశాం. ప్రభుత్వం ఎప్పుడు అనుమతి ఇస్తే అప్పుడు దరఖాస్తులను అప్‌లోడ్ చేసి సాదాబైనామాల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభిస్తాం.

- దయానంద్, జాయింట్ కలెక్టర్ వరంగల్ అర్బన్ జిల్లా



సిటీకి.. డయాబెటీస్

- వరంగల్ మహానగరంలో పెరుగుతున్న మధుమేహ వ్యాధిగ్రస్తులు
- రాష్ట్రం సగటుకన్నా 1.4 శాతం అధికం
- జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వెల్లడి
- మానసిక ఒత్తిడి, వ్యాయామలేమి వ్యాధికి కారణం

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

వరంగల్ మహానగర పురుషుల్లో మధుమేహవ్యాధి తీవ్రత అధికంగా ఉన్నది. రాష్ట్రంలో సగటు కన్నా నగరవాసుల్లో 1.4శాతం మధుమేహ రోగులు అధికంగా ఉన్నారు. ఇటీవల కేంద్ర, ఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన జాతీయ కుటుంబ సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం.. 15-49 ఏళ్ళ మధ్య వయసున్న పురుషుల్లో రక్తంలో చక్కెర ఆరు శాతం అధికంగా ఉన్నట్టు తేలింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాత్రం ఇదే వయసు వాళ్ళు 7.4శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారు. ఈ 7.4 శాతం పురుషుల్లో రక్తంలో చక్కెర శాతం అధికంగా ఉంది. అంటే మొత్తం అవిభాజ్య వరంగల్ జిల్లా జనాభా 35లక్షల మందిలో (50 ఏళ్ళ వయసున్న 11.66 లక్షల మంది పురుషులతో కలుపుకొని) 86వేల మంది వ్యాధి బారినపడ్డట్టు సర్వేలో స్పష్టం అయింది. ఇది అత్యంత ఆందోళనకరమైన అంశమని నగరంలోని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పురుషుల్లోనే ఎక్కువ

పాత వరంగల్ జిల్లాలో స్త్రీల కన్నా పరుషుల్లో మధుమేహవ్యాధి ఎక్కువగా ఉండడానికి కారణం.. వారు రోడ్డు పక్కన అపరిశుభ్ర పరిసరాల్లో అమ్మే చిరుతిళ్ళు తరుచూగా తింటుండడమేనని డాక్టర్లు చెబుతున్నారు. దీనికి తోడు మానసికఒత్తిడి, అస్తవ్యస్థ జీవన విధానం, శారీరక వ్యాయామం లేకపోవడం కూడా ప్రధాన కారణమంటున్నారు. అందువల్లనే పరుషులు సునాయాసంగా మధుమేహం బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చక్కెర మోతాదులు


అంతర్జాతీయంగా ఆమోదించిన ప్రమాణాల ప్రకారం ఆరోగ్యకరమైన వ్యక్తిలో చక్కెర శాతం 100 మిల్లీ గ్రాములకన్నా తక్కువ ఉంటే అతడు సాధారణంగా ఉన్నట్టే. మధుమేహ దశ ప్రారంభానికి ముందు చక్కెర శాతం 100-125 మిల్లీగ్రాముల మధ్య ఉంటుంది. మధుమేహ దశ 126 మిల్లీగ్రాముల నుంచి ప్రారంభమవుతుంది. 140 మిల్లీగ్రాములు దాటితే మధుమేహం అధికంగా ఉన్నట్టే. అవిభాజ్య వరంగల్ జిల్లాలో ఎండోక్రైనాలజీ డాక్టర్లు జనాభా నిష్పత్తి (ప్రస్తుతం ముగ్గురు ఎండోక్రైనాలజిస్టులు మాత్రమే ఉన్నారు)ని బట్టి చూస్తే చాలా తక్కువగా ఉన్నారు. ఫలితంగా మధుమేహ రోగుల చికిత్సకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అరకొర చికిత్స

మధుమేహ రోగ నిర్ధారణ చికిత్సా కేంద్రాల్లో ఇటీవల ద్వితీయ శ్రేణి నగరాల్లో వేగంగా విస్తరిస్తున్న ఐడియా క్లినిక్స్ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డయాబెటీస్, ఎండోక్రైనాలజీ, ఆడిపాసిటీ) వల్ల సమస్య కొంత వరకైనా తీరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మధుమేహ చికిత్స విధానాల్లో నాణ్యత కూడా ద్వితీయ శ్రేణి నగరాల్లో అంతంత మాత్రంగానే ఉంటోంది. నైపుణ్యమున్న డాక్టర్లు తగినంత మంది లేకపోవడం, డాక్టర్-రోగి నిష్పత్తి తక్కువగా ఉండడం, అన్ని రకాల సంబంధిత రోగ నిర్ధారణ చికిత్సా సదుపాయాలుండే కేంద్రాలు లేకపోవడం కూడా రోగుల పెరుగుదలకు దోహదం చేస్తోంది. మధుమేహ నెఫ్రోపతి మధుమేహ నేత్ర సమస్యలు, మధుమేహ కాలి సమస్యలు నిర్ధారించే కేంద్రాలు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది.







మధుమేహానికి దూరంగా ఉండాలంటే...

- ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలి
- సమయానికి ఆహారం తీసుకోవాలి
- నూనె పదార్థాలు ఎక్కువ తీసుకోకూడదు
- అదే పనిగా టీవీ చూడకూడదు
- ఆహారపు అలవాట్లు, పద్ధతులు మార్చుకోవాలి
- మూడు నెలలకోసారి షుగర్ పరీక్షలు చేయించుకోవాలి
- ప్రతీ రోజు ఒక గంట వ్యాయామం చేయాలి
- మానసిక ఒత్తిడులకు దూరంగా ఉండాలి

పెరుగుతున్న మధుమేహరోగులు

వరంగల్ నగరంలో మధుమేహ రోగుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. 1970-80 మధ్య కాలంలో ఉన్న మధుమేహ వ్యాధి పరిస్థితులకు ఇప్పటికీ ఎంతో ఉంది. ఆ రోజుల్లో మధుమేహం బారిన పడిన రోగులు 50-60 ఏళ్ళ వయసులో ఉండేవారు. ఇప్పుడు రోజులు పూర్తిగా మారిపోయాయి. తండ్రీ కొడుకులిద్దరూ మధుమేహ రోగ చికిత్సకు కలిసి వస్తుండడం ఎంతో బాధాకరం. సరైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు, వ్యాయామం వల్ల మదుమేహాన్ని నియంత్రించవచ్చు.

- డాక్టర్ సుధాకర్‌రావు, ప్రముఖ ఎండోక్రైనాలజిస్టు



వరంగల్‌లో ఐడియా క్లినిక్

వరంగల్ నగరంలో ఐడియా క్లినిక్ అందుబాటులోకి రాబోతోంది. 2015లో హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ప్రారంభమైన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డయాబెటిస్, ఎండోక్రైనాలజి అండ్ ఆడిపాసిటీ (ఐడియా) మధుమేహ వ్యాధిగ్రస్తులకు అత్యాధునిక సదుపాయాలతో రోగ నిర్ధారణ చికిత్సలు అందిస్తోంది. ఒక చోట పన్నెండు మందికిపైగా డాక్టర్లు మధుమేహ సంబంధిత వ్యాధులైన న్యూరోపతి నెఫ్రోపతి, పౌష్టికాహార సూచనలు, హృద్రోగం, రోగ నిర్ధారణలు, ఫిజియోతెరపీ, మానసిక వ్యాధి నిర్ధారణ వంటివెన్నో వైద్య చికిత్సలు చేస్తుంటారు. ఈ కేంద్రం హన్మకొండ నక్కలగుటలోని ఆశ్విని ఆస్పత్రిలో ఈనెల 13వ తేదీన ప్రారంభమవుతుంది.

- డాక్టర్ కలహలపల్లి శ్యామ్, ఐడియా సెంటర్స్ సంచాలకుడు



హ్యాపీ 4 డేస్

కలెక్టరేట్ (వరంగల్ అర్బన్)


ప్రతీ రోజు కార్యాలయంలో ఫైళ్లతో కుస్తీ.. పనిభారం భరించలేక పోతున్నాం.. కాస్త విశ్రాంతి తీసుకునే సమయం దొరికితే బాగుండు.. అంటూ ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఇది సదావకాశం. నేడు శనివారం నుంచి వరుసగా నాలుగు రోజులు(ఈనెల 12 నుంచి 15వరకు) సెలవులు వచ్చాయి. రెండో శనివారం, ఆదివారం, శ్రీ క్రిష్ణాష్టమి, ఆగస్టు 15 వేడుకలు.. ఇలా నాలుగు రోజులు ప్రభుత్వ సెలవులు రావడంతో కుటుంబసభ్యులతో టూర్ ప్లాన్ చేసుకుంటున్నారు.

కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత సుమారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది కొరత కారణంగా ప్రతీ ఉద్యోగిపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంది. అంతకుముందు నగరంలో పని చేసిన ఉద్యోగులు ప్రస్తుతం జయశంకర్, మహబూబాబాద్, జనగామ, రూరల్ జిల్లాల్లో ఉద్యోగం చేస్తున్నారు. వీరు రోజూ పనిచేసే ప్రాంతం నుంచి వరంగల్ నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. అటు పని ఒత్తిడితో పాటు ప్రయాణ బడలికతో అలసిపోతున్నారు. కొన్ని శాఖల్లో రాత్రి 10గంటల సమయం వరకు విధులు నిర్వర్తిస్తున్నారు. ఇలా ప్రతీరోజు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఉద్యోగులకు నాలుగు రోజుల సెలవులు ఊరట నిచ్చాయి. నాలుగురోజుల పాటు కుటుంబ సభ్యులతో గడుపుదామని సిద్ధమవుతున్నారు.



హైదరాబాద్, బెంగుళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న తమ పిల్లలకు సైతం వీకెండ్‌తో కలిపి రెండు రోజులు సెలవు రావడంతో వారిని పిలిపించుకుంటున్నారు. దీనికితోడు కొత్త సినిమాలు సైతం విడుదల అయ్యాయి. దీంతో ఉద్యోగులు కాలక్షేపం కోసం సినిమాలు, షాపింగ్ మాల్స్, టూరిజం ప్రదేశాలను పెద్ద ఎత్తున సందర్శించనున్నారు. ఆగస్టు 15 వేడుకల కారణంగా ఉద్యోగస్తులకు కాస్త పని ఉన్నప్పటికీ ఫైళ్ళ ఒత్తిడి నుంచి మాత్రం తప్పించుకుంటున్నామనే ఆనందం ఉంది. ఈ నాలుగు రోజుల పాటు సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, పర్యాటక ప్రాంతాలు, హోటళ్ళు సందడిగా మారనున్నాయి. అయితే ఇంకేందుకు ఆలస్యం.. మీరు కూడా ఈ నాలుగు రోజులు కుటుంబసభ్యులతో హ్యాపీగా గడపండి..

- వరుసగా నాలుగు సెలవులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు
- కుటుంబ సభ్యులతో గడిపే అవకాశం
- సందడిగా మారనున్న పర్యాటక ప్రాంతాలు, సినిమా హాళ్ళు, హోటళ్ళు



ఘాటెక్కిన ఉల్లి

- కిలో హోల్‌సేల్‌గా రూ.30, రిటేల్‌గా రూ.50
- మరింత పెరిగే అవకాశం ఉందంటున్న వ్యాపారులు

వరంగల్‌టౌన్



ఉల్లి ధరలకు రెక్కొలొచ్చాయి. నాలుగు రోజుల కిందటి వరకు కిలో రూ.10 ఉండగా, అమాంతం ఉల్లిగడ్డ ధర పెరిగిపోయింది. హోల్‌సేల్ దుకాణాలలోనే కిలో రూ.30 కాగా, రిటేల్ కిరాణాషాపుల వరకు వచ్చేసరికి కిలో ఉల్లి రూ.50కి ఎగబాకింది. ఇంకా పెరిగే అవకాముందని వ్యాపారులు చెబుతుండడంతో సామాన్య జీవులు కలవరపడుతున్నారు. నిన్న మొన్నటి వరకు టామాట ధరలు కొండెక్కి కూర్చుంటే... ఇప్పుడు ఉల్లి వంతు వచ్చింది. దీంతో సామాన్యుడి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది. ఉల్లి ధరలు మరింత పెరగక ముందే సంబంధిత అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకుని ధరలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే గతంలో లాగా సబ్సిడీతో ఉల్లిగడ్డల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ధర ఎందుకు పెరిగిందంటే..

ఇటీవల కురిసిన వర్షాలకు ఉల్లిగడ్డలు పాడైపోయాయి. అలాగే మన ప్రాంతాలలో ఉల్లి సాగు తగ్గడంతో ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, హర్యాణా రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు. విషయం తెలిసిన వాళ్ల ఇప్పటికే ఐదు, పది కిలోల చొప్పున తీసుకు వెళుతున్నారని కూడా చెబుతున్నారు.

ప్రభుత్వం సబ్సిడీతో ఉల్లిగడ్డ పంపిణీ చేయాలి



ఉల్లి గడ్డలు కిలో రూ.30 దాటితే ప్రభుత్వమే సబ్సిడీ మీద ప్రతీ కుటుంబానికి నెలకు ఐదు కిలోల చొప్పున పంపిణీ చేయాలి. గతంలో కూడా ఉల్లిగడ్డలను ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసింది. అయితే ధరల పెరుగుదలపై అధికారులు వెంటనే స్పందించి ధరల నియంత్రణకు చర్యలను చేపట్టాలి.

- ఉమారాణి ఇందిరమ్మ కాలనీ


1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకీ, మూడో అంకెను నాలుగో స్థానంలోకీ, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరో స్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30
A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?
26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35
1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38
కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి
37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు
టిఎస్‌సిఎబి

